## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



హనుమకొండ, జూన్ 02(వుదయం జిల్లా ప్రతినిధి) : పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల,(అటామస్) హనుమకొండలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్ట్ నెన్ట్ ప్రొఫెసర్ బి.చంద్రమౌళి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ,అమరవీరుల త్యాగఫలితంగా తెలంగాణ సిద్దించిందనీ, అమరులైన మహనీయులను స్మరించుకుంటూ తెలంగాణ అవతరణ దినోత్సవ ప్రాధాన్యతను తెలియజేశారు.తెలంగాణ దేశంలో అగ్రగామి రాష్ట్రంగా రూపొందడానికి విద్యార్థులు,యువత శ్రమించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.జి.సుహాసిని, ఇక్యూ ఏ సి కోఆర్డినేట్ డా. డి.సురేశ్ బాబు, అకడమిక్ కోఆర్డినేటర్ డా. ఎం.అరుణ, వివిధ విభాగాల అధిపతులు,బోధన,బోధనేతర సిబ్బంది, విద్యార్దులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్



మెట్ పల్లి జూన్ 02 (వుదయం విలేఖరి) మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు వ్యాపారస్తులు హమాలీలు చాట కార్మికులు కార్యదర్శి కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా పి ఎం ఎస్ ఎస్ వై లో రాష్ట్ర అవతరణ వేడుకలు



వరంగల్, జూన్ 02(వుదయం జిల్లా ప్రతినిధి) : కాకతీయ మెడికల్ కాలేజ్ ఆవరణలో గల పి ఎం ఎస్ ఎస్ వై సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఎగురవేసి, తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చడానికి బలదానం చేసిన తెలంగాణ అమరవీరులను స్మరించుకుంటూ ప్రొఫెసర్ జయశంకర్ సార్ తెలంగాణకు రాష్ట్ర సాధన కోసం కృషి చేసిన విధానాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపర్డెంట్ డాక్టర్. అనిల్ బాలరాజు, ఆర్ఎంఓ దీపక్ రెడ్డి, వైద్యులు హాస్పిటల్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## 17వ డివిజన్ లో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.



కుత్బుల్లాపూర్, జూన్ 2,(వుదయం ప్రతినిధి), నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 17వ డివిజన్ లో స్థానిక మాజీ కార్పొరేటర్ ఆగం రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ జాతీయ జెండా, బి అర్ ఎస్ పార్టీ జెండా ఆవిష్కరించి, తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి అమరులుకు నివాళులు అర్పించారు. కార్పొరేషన్ ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి అర్ ఎస్ డివిజన్ అధ్యక్షులు బద్రి, బి.సి అధ్యక్షులు చందు, జల్లూరి రమణ, సుబ్బారావు, లక్ష్మీనారాయణ, సురేష్, శేఖర్, సాయిల్, డివిజన్ ప్రజలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**అయిజ మున్సిపల్ కమిషనర్ సి హెచ్. సైదులు**





అలంపూర్ జూన్ 2 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణంలోనీ పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ సి ఎచ్. సైదులు సోమవారం11 వ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి, డాక్టర్ బి అర్.అంబేద్కర్, ప్రొఫెసర్ జయశంకర్ గార్ల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లార్పించి తదనంతరం మున్సిపల్ కమిషనర్ సి ఎచ్. సైదులు గ చేతుల మీదుగా జాతీయ జెండాను ఎగరవేయడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రం లో తెలంగాణ ప్రాంతం మొత్తం కరువు కాటకాలతో, వ్యవసాయానికి సాగు నీరు లేక, విద్యార్థులకు ఉద్యోగాలు రాక అల్లాడిపోయేదని, ప్రత్యేక రాష్ట్ర సిద్ధి కొరకు చాలా ఏండ్లు పోరాడి అమరవీరులు తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి రాష్ట్రాన్ని సాదించుకోవడం జరిగిందని, కొట్లాడి సాధించుకున్న రాష్ట్రాన్ని అందరూ సమన్వయం తో పని చేస్తూ అభివృద్ధి పథంలో ముందుకు తీసుకురావాలని కోరారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 100 రోజుల ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా పట్టణ ప్రజలకు అవగాహనా నిమిత్తం మునిసిపల్ కార్యాలయం నుండి క్రొత్త బస్టాండ్ వరకు మునిసిపల్ సిబ్బంది, అర్ పి. లతో కలిసి ర్యాలీగా వెల్లి అక్కడ మానవ హారం నిర్వహించి ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు, కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ రెగ్యులర్, ఔటసోర్సింగ్ స్టాఫ్, మెప్మా సి ఎల్ అర్ పి. లు, అర్ పి లు తదితరులు పాల్గొన్నారు.

# వడ్డీతో సహా చెల్లిస్తా..

- అందరిని గుర్తుపెట్టుకుంటా.. పోలీసులు కూడా గుర్తుంచుకోవాలి..
- వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ దే విజయం..
- డోర్నకల్ నుంచి గెలిచి క్యాబినెట్లో మంత్రిగా ఉంటా..
- మాజీ ఎమ్మెల్యే 'రెడ్యా' డైరెక్ట్ వార్నింగ్



– మహబూబాబాద్ జిల్లా డోర్నకల్/( వుదయం ప్రతినిధి) , డోర్నకల్: రాష్ట్ర అవతరణ వేడుకలు డోర్నకల్ నియోజకవర్గంలో హాట్ టాపిగ్ గా మారాయి. ఓ వైపు కాంగ్రెస్ మరోవైపు బీఆర్ఎస్ డోర్నకల్ మండల కేంద్రంలో జరిగిన వేడుకల్లో ఎవరికి వారుగా బల ప్రదర్శకు దిగటంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. తొలుత బీఆర్ఎస్ గద్దె ను ఆనుకుని కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ స్టేజీని నిర్మించటం, అనంతరం బీఆర్ఎస్ తన కార్యక్రమాన్ని వేరే చోటుకి మార్చుకుని అక్కడికి కాంగ్రెస్ ఉత్సవాలు జరుగుతున్న సెంటర్ మీదుగా వెళ్లటంతో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య తోపులాట నెలకొంది. అనంతరం బీఆర్ఎస్ ఏర్పాటు చేసిన సభ వేదిక నుంచి మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ సంచలన కామెంట్స్ చేశారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని, డోర్నకల్ నుంచి తాను గెలుపొంది క్యాబినెట్లో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తానని జోస్యం పలికారు. ఎవరెవరు ఏమి చేస్తున్నారో తనకు తెలుసని, అందరిని గుర్తు పెట్టుకుంటున్నాని, తాను గెలిచాక అందరికి వడ్డీతో సహా చెల్లిస్తానని డైరెక్ట్ వార్నింగ్ ఇచ్చారు. అంతటితో ఆగకుండా పోలీసులకు సైతం ఆయన పరోక్ష హెచ్చరికలు జారీ చేశారు. వచ్చేది తమ ప్రభుత్వమే నని అది వారు గుర్తుంచుకోవాలని ఘాటుగా వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ బిక్షం రెడ్డి, మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ విద్యాసాగర్ , మాజీ ఎంపీపీ, బాలు నాయక్, మన్నెగూడెం సొసైటీ చైర్మన్ మన్మధరావు,మాజీ వార్డు కౌన్సిలర్లు సంధ్య రాణి, లాయర్ రమేష్, కొత్త వీరన్న, మాజీ ఎంపీటీసీ నంద్యాల మధు, మాజీ సొసైటీ చైర్మన్ రాయల వెంకటేశ్వర్లు, మైనార్టీ నాయకులు గౌస్ ప్రసాద్, మాజీ వైస్ ఎంపీపీ తుమ్మ వెంకట రెడ్డి, మాజీ సర్పంచులు బోస్ వెంకన్న, అంజయ్య, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఎన్ఎంసి లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..



కుత్బుల్లాపూర్, జూన్ 2,(వుదయం ప్రతినిధి),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో11వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రగతినగర్ లోని త్రీ మంకీస్ సర్కిల్ దగ్గర కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ఎంసి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరణ చేసి తెలంగాణ అమరల వీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. తెలంగాణను ఇచ్చిన సోనియమ్మ, కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రఫీయా బేగం, ఎన్ ఎన్ సి కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ఇందిరా, కుమార్ యాదవ్, శ్రీశైలం యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీణ్, నారాయణ రెడ్డి, ఏలూరి సత్య, లింగాల గంగాధర్, వరగాని వాసు, విజయ్ కుమార్, మధుసూదన్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, పంగా శ్రీనివాసరావు, మల్లికార్జున్, బికన్ షా, ప్రేమ్ కుమార్, గూడూరు మురళీ, గోలి శ్రీను, తులసీదాస్, రఫత్, ఆదిరెడ్డి, సురేంద్ర యాదవ్, వినోద్, రవీంద్ర, మహమూద్, ప్రభాకర్ రెడ్డి, రాంచందర్ నాయక్, నరసింహారెడ్డి, సాయిరాజ్, విష్ణు, బాలకృష్ణ, పితాని శ్రీనివాసరావు,, లక్ష్మణ్, హరిబాబు, రఘు, శ్రీనివాస్, మహిపాల్, కృష్ణ, రామానాయుడు, శ్రీదేవి, సరితా రెడ్డి, ధనలక్ష్మి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు.

పాలేరు, జూన్02(వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు సోమవారం అన్నారుగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తల్లాడ మండల వ్యవసాయ శాఖ అధికారి, అన్నారుగూడెం గ్రామ ప్రత్యేక అధికారి తాజూద్దీన్, గ్రామ సెక్రెటరీ వెంకటేశ్వర్లు హాజరై జాతీయ పతాకం ఎగరవేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి తాజుద్దీన్ మాట్లాడుతూ రాష్ట్ర సాధనలోని అమరవీరుల త్యాగం ఎప్పుడు మరువలేనిదన్నారు.

## తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు...

**వందరోజుల కార్యాచరణ..**

**మున్సిపల్ కమిషనర్ ఏ మారుతి ప్రసాద్**



కోరుట్ల జూన్ 02 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మున్సిపాలిటీలో వందరోజుల కార్యాచరణలో భాగంగా రెండు జూన్ 2025 సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మున్సిపల్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు అనంతరం మున్సిపల్ కమిషనర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన వందరోజుల కార్యాచరణ కార్యక్రమాన్ని కోరుట్ల మున్సిపల్ కమిషనర్ ఏ మారుతి ప్రసాద్ జెండా ఊపి ప్రారంభించారు ఇట్టి కార్యక్రమం మున్సిపల్ కార్యాలయం నుండి కొత్త బస్టాండ్ వరకు వందరోజుల ప్రణాళిక కార్యక్రమం పై ర్యాలీ మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేయడం జరిగింది మెప్మా సిబ్బంది కార్యదర్శి సిబ్బందితో వందరోజుల ప్రణాళిక పై అవగాహన సమావేశం నిర్వహించారు ఇందులో భాగంగా సానిటేషన్ సిబ్బందికి పిపి కిడ్స్ అందజేశారు సిబ్బంది ఫుడ్ స్టాల్ ప్రారంభించారు అనంతరం మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100 రోజుల కార్యక్రమాన్ని కోరుట్ల ప్రజల విజయవంతం చేయగలరని ఇందులో భాగంగా మొదటి రోజు నుండి తడి పొడి చెత్త వేరు చేసే విధానం గురించి ప్లాస్టిక్ నిషేధం పబ్లిక్ టాయిలెట్ల వినియోగం పరిసరాల పరిశుభ్రత వనమహోత్సవం భువన్ సర్వే మహిళా సంఘాల పథకాలు మలేరియా డెంగ్యూ డ్రైడే ఫ్రైడే స్వచ్ఛత పోటీలు మహిళా సంఘాలకు వివిధ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఏ మారుతి ప్రసాద్ మున్సిపల్ సిబ్బంది మోప్మా సిబ్బంది మహిళా సంఘాల సభ్యులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



వెల్దండ జూన్ 2 (వు దయం ప్రతినిధి) రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం మండల కేంద్రం తోపాటు పరిసర గ్రామాలలో ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు కళాశాలలు కార్యాలయాల్లో ఆవరణలో జాతీయ జెండాలు ఎగరేసి తెలంగాణ గీతాన్ని పాడి తెలంగాణ అమరవీరులను స్మరించుకున్నారు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి జెండా ఆవిష్కరించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ పోరాటంలో వందలాదిమంది ప్రాణాలర్పించారని వారిని ఈ రాష్ట్రం ఎప్పటికీ మర్చిపోదని సాధించుకున్న తెలంగాణ లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి పథంలో ముందడుగు వేస్తుందని అన్నారు అంతకుముందు తాసిల్దార్ కార్యాలయం ముందు తాసిల్దార్ కార్తీక్ కుమార్ జెండా ఎగురవేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మోతిలాల్ నాయక్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, మార్కెట్ చైర్మన్ ఉమా మనీలా సంజీవ యాదవ్, డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, పర్వత రెడ్డి, నారాయణ, కృష్ణ ముదిరాజ్, పుల్లయ్య, శేఖర్,, రషీద్,, ఎర్ర శీను,, శ్రీను యాదవ్, టిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీపీ రాంరెడ్డి, సర్పంచ్ నిరంజన్, జోగయ్య,, శంకర్, తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు

## పి ఎమ్. విశ్వకర్మ లబ్ధిదారులను ఇబ్బంది పెడుతున్న జిల్లా బ్యాంకు అధికారులు

**జిల్లా బీజేపీ మాజీ అధ్యక్షులు రామచంద్రారెడ్డి**




అలంపూర్ జూన్ 2 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల కేంద్రంలో గల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ ని కలిసి పీఎం విశ్వకర్మ లబ్ధిదారులను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నారని జిల్లా మాజీ అధ్యక్షులు రామచంద్ర రెడ్డి మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాన్యశ్రీ ప్రధాని నరేంద్ర మోడీ ఒక మంచి సంకల్పంతో ప్రతిష్టత్మకంగా పి ఎమ్. విశ్వకర్మ పేరుతో 18 రకాల కుల వృత్తుల వారికి లబ్ధి చేరుకూర్చి వారి యొక్క జీవితాలు బాగుపరచాలని ప్రవేశపెట్టడం జరిగింది. దాన్లో భాగంగా చాలామంది లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్న సమయంలోజోగులాంబ గద్వాల జిల్లాలో ఉన్నటువంటి బ్యాంకుల అధికారుల యొక్క నిర్లక్ష్యం వల్ల వారు ఇక్కడున్నటువంటి లబ్ధిదారులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ఎందుకనగా 6 మాసాలకు పైగా ట్రైనింగ్ అయి వచ్చినటువంటి లబ్ధిదారులకు కనీసం జిల్లా కేంద్రం నుంచి స్థానిక బ్రాంచ్ లకు లిస్టు పంపకపోవడం చాలా శోచనీయం దీన్ని తీవ్రంగా పరిగణిస్తుంది, ఎందుకంటే నరేంద్ర మోడీ వారి జీవితాలు బాగుపడాలి చేస్తే మరి బ్యాంకు యాజమాన్యం ఎందుకొరకు ఈ రకంగా అలసత్వం వహించి నిర్లక్ష్యం వహించి పేద ప్రజల యొక్క జీవితాలతో చెలగాటం మారుతున్నారని ప్రశ్నించారు. నిజంగా గనుక వాళ్ళ ఈ యొక్క లోన్లు సరైన సమయానికి ఇస్తే మరీ రీపేమెంట్ చేస్తే లక్ష నుంచి మూడు లక్షల రూపాయల వరకు వచ్చే అవకాశం ఉంటుంది, వాళ్ళ కుటుంబం బాగుపడుతుంది, కాని స్థానికంలో ఉన్నటువంటి జిల్లా బ్యాంక్ యాజమాన్యం ఈ యొక్క మండలాల బ్రాంచ్లకు పంపకపోవడం వల్ల తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. దీనితో పాటు గ్రామపంచాయతీలో లాగిన్, జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల లాగిన్ నుండి పంపినా కానీ జిల్లా అధికారుల నిర్లక్ష్యం వల్ల చాలా మందికి ఇబ్బంది అవుతుంది. జిల్లాలో ఉన్నటువంటి అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలలో పూర్తిస్థాయిగా లాగిన్ ఇవ్వాలని అన్నారు. లేనిపక్షంలో వేలాదిగా లబ్ధిదారులు అందరిని తీసుకెళ్లి జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున ధర్నా చేసి వివిధ రకాలుగా నిరసన చేసి, ఇబ్బంది పెడుతున్న వారందరి పై చర్య తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ తరఫున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి,కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడికొండ భీమ్ సేన్ రావు, లక్ష్మణ్ గౌడ్, లక్ష్మణాచారి, రఘు, వినోద్. శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్ ఆచారి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మెట్పల్లి మున్సిపాలిటీలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.




మెట్ పల్లి జూన్ 02 (వుదయం విలేఖరి) తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మెట్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన మున్సిపల్ కమిషనర్ టీ మోహన్ అనంతరం కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ తెలంగాణ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలలో జూన్ 2 నుండి సెప్టెంబర్ 10 వరకు జరిగే 100 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది ఇందులో భాగంగా మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు అందరికి నూతన ఆప్రాన్ లను పంపిణీ చేశారు అలాగే మున్సిపల్ సిబ్బంది మెప్మా ఆర్పీలు పుర ప్రముఖులు పట్టణ ప్రజలందరితో కలిసి ర్యాలీ నిర్వహించి అనంతరం మానవహారం ఏర్పాటు చేసి కమిషనర్ ఆధ్వర్యంలో 100 రోజుల ప్రణాళికా విజయానికి ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి మోహన్ తో పాటు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది మోప్మా సిబ్బంది ఆర్పీలు పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు

# ఉచిత మెగా ఐ క్యాంప్ కు విశేష స్పందన.



కుత్బుల్లాపూర్, జూన్ 2,(వుదయం ప్రతినిధి),లుక్స్ గ్లోబల్ ఫౌండేషన్ ,కారుణ్య వెల్ఫేర్ సొసైటీ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత మెగా కంటి పరీక్షల వైద్య శిబిరం నిజాంపేట బండారి లేఔట్ లోని రాజధాని స్కూల్ నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఎల్వి ప్రసాద్ ఐ ఇనిస్ట్యూట్ వైద్యులచే అవసరమైన కంటి పరీక్షలు నిర్వహించగా ఈ వైద్య శిబిరంలో సుమారుగా 200 మంది ప్రజలు పాల్గొని వైద్య కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బాచుపల్లి సీఐ ఉపేందర్ మాట్లాడుతూ సర్వేంద్రియా నయనం ప్రధానం అని ప్రతి ఒక్కరికి కళ్ళు చాలా ముఖ్యమైనవని సున్నితమైనవని ప్రతి ఒక్కరు తరచుగా తమ కళ్ళను వైద్యులచే పరీక్షించుకోవడం ద్వారా మన కంటికి వచ్చే సమస్యలను ఆదిలోనే పరిష్కరించుకోవచ్చని ఈ రోజులలో మొబైల్ వాడకం పెరగడం ద్వారా కంటి చూపు సమస్యలు పెరుగుతున్నాయని మొబైల్ వాడకం సాధ్యమైనంత వరకు తగ్గించుకోవాలని సూచించారు. ప్రజలకు ఉపయోగ పడే ఈ విధమైన సేవాభావంతో ఏర్పాటు చేసిన ఐ క్యాంప్ నిర్వాహకులైన లుక్స్ గ్లోబల్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ బిక్షపతి యాదవ్ ను కారుణ్య వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు దాసి నాగరాజును అభినందిస్తున్నామని ఇలాంటి ప్రజలకు ఉపయోగపడే సేవా దృక్పథంతో నిర్వహించే ఇలాంటి కార్యక్రమాలు ఎక్కువగా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ఎల్వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ వైద్య బృందానికి రాజధాని స్కూల్ యాజమాన్యానికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

# కెసిఆర్ ఆకుంటిత పోరాటం తోనే తెలంగాణ సాకారం...

**విఫల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..**
**కెసిఆర్ కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు..**
**తెలంగాణ ఆవిర్భావ ఉత్సవాలు జరుపుకుంటున్నాం...**




పర్వతగిరి , జూన్02(వుదయం ప్రతినిధి): వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం పత్రికాప్రతినిధులకు డల్లాస్ నుండి ప్రకటన ద్వారా మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు తెలంగాణ కోసం అమరులైన విద్యార్థులను పార్టీ కార్యకర్తలను స్మరించుకొని వారికి శ్రద్ధాంజలి ఘటిస్తున్నానని తెలియజేశారు. తెలంగాణ సాధించుటకు ప్రొఫెసర్ జయశంకర్ సేవలు మరువలేనివి అన్నారు. 60 ఏళ్ల తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర కలను ఆకుంటిత పోరాటం తో సాకారం చేసిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ కె దక్కుతుందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నీళ్లు, నిధులు, నియామకాల కోసమే తెలంగాణ ఉద్యమం చేపట్టామని, కెసిఆర్ సారథ్యంలో సాధించుకున్నామన్నారు. ఎక్కడో ఉన్న కాళేశ్వరం నుండి ప్రాజెక్ట్ ల ద్వారా వందల కిలోమీటర్లు సాగు, తాగు నీళ్లు తెచ్చుకున్నామ్మన్నారు. అభివృద్ధి, సంక్షేమం లో తెలంగాణ ను దేశంలోనే నెం 1 గా తీర్చిదిద్దడంజరిగిందన్నారు.. మాయమాటలతో అధికారం లోకి వొచ్చిన రేవంత్ రెడ్డి ఎక్కడో ఉన్న తెలంగాణ ను వెనక్కి తీసుకెళ్ళాడన్నారు. దేశంలోనే విఫల ముఖ్యమంత్రి గా రేవంత్ రెడ్డి చరిత్ర లో నిలిచి పోయాడన్నారు. కెసిఆర్ అధికారం లో లేకపోవడంతో ఎం కోల్పోయామో తెలంగాణ ప్రజలు గమనించారన్నారు. కెసిఆర్ కోసం తెలంగాణ ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు.

తెలంగాణ ఉద్యమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా కీలక పాత్ర పోషించిందని, ఉద్యమాల గడ్డ గా నిలిచిపోయాయన్నారు..

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

వెల్దండ జూన్ 2 (వు దయం ప్రతినిధి) రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం మండల కేంద్రం తోపాటు పరిసర గ్రామాలలో ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు కళాశాలలు కార్యాలయాల్లో ఆవరణలో జాతీయ జెండాలు ఎగరేసి తెలంగాణ గీతాన్ని పాడి తెలంగాణ అమరవీరులను స్మరించుకున్నారు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి జెండా ఆవిష్కరించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ పోరాటంలో వందలాదిమంది ప్రాణాలర్పించారని వారిని ఈ రాష్ట్రం ఎప్పటికీ మర్చిపోదని సాధించుకున్న తెలంగాణ లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి పథంలో ముందడుగు వేస్తుందని అన్నారు అంతకుముందు తాసిల్దార్ కార్యాలయం ముందు తాసిల్దార్ కార్తీక్ కుమార్ జెండా ఎగురవేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మోతిలాల్ నాయక్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, మార్కెట్ చైర్మన్ ఉమా మనీలా సంజీవ యాదవ్, డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, పర్వత రెడ్డి, నారాయణ, కృష్ణ ముదిరాజ్, పుల్లయ్య, శేఖర్,, రషీద్,, ఎర్ర శీను,, శ్రీను యాదవ్, టిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీపీ రాంరెడ్డి, సర్పంచ్ నిరంజన్, జోగయ్య,, శంకర్, తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు

# రాజన్న సేవలో ఎంత మంది భక్తజనం

వేములవాడ, జూన్02(వుదయం ప్రతినిధి): వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారిని సోమవారం 33వేల 393 మంది భక్తులు మధ్యాహ్నం 12: 30 గంటల వరకు దర్శించుకున్నారని ఈవో వినోద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో ఆలయంతో పాటు పరిసర ప్రాంతాలు భక్తులతో కిటకిటలాడాయి. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం స్వామివారికి ఇష్టమైన రోజుకోవడంతో కోడె మొక్కులతో పాటు ఇతర మొక్కులు చెల్లించుకొని సేవలో తరించారు.

# బిఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు.

**జాతీయ జెండాను ఆవిష్కరించిన కల్వకుంట్ల విద్యాసాగర్ రావు**



జగిత్యాల జూన్ 02 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా భారత రాష్ట్ర సమితి పార్టీ జెండా ఆవిష్కరించిన జగిత్యాల జిల్లా భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# నేడు ఉదయం 7 గంటల నుండి 11 గంటలకు వరకు విద్యుత్ సరఫరా నిలిపివేత.

**అన్ని సబ్స్టేషన్లలో మరమ్మతులు.**
**విద్యుత్ ఏఈ మంగమ్మ.**



ఖానాపురం జూన్02(వుదయం ప్రతినిధి): నేడు ఉదయం ఏడు గంటల నుండి 11 గంటల వరకు అన్ని సబ్ స్టేషన్ లోని ఫీడర్లను మరమ్మతులు చేస్తున్న సందర్భంగా విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్లు విద్యుత్ ఏఈ మంగమ్మ తెలిపారు. ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ మండల కేంద్రంతో పాటు మండలంలోని మంగళవారిపేట, అశోక్ నగర్ మూడు సబ్స్టేషన్ల పరి ధిలోని మరమ్మతులు చేస్తున్న సందర్భంగా కరెంటులో ఉదయం ఏడు నుంచి 11 గంటల వరకు అంతరాయం ఉంటుందని మండల ప్రజలు గమనించగలరని విద్యుత్ ఏఈ తెలిపారు.

# టీయూడబ్ల్యూజె (ఐజెయూ) ఆధ్వర్యంలో ఘన సన్మానం



కొత్తగూడ జూన్ 02(వుదయం ప్రతినిధి ):ట్రైబల్ జర్నలిస్ట్ అద్వర్యం లో జరిగిన రాష్ట్ర మహా సభ లో రాష్ట్రా ఉపాధ్యక్షులు గా ఎన్నికైన బుర్కా యాదగిరి కి మరియు రాష్ట్ర కార్య వర్గ సభ్యునిగా ఎన్నికైన తాటి సుదర్శన్ లకు సోమవారం మండల కేంద్రం లోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో కొత్తగూడ టీ యూ డబ్ల్యూ జె (ఐ జె యూ ) మండల కమిటీ ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించి, అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో టీ యూ డబ్ల్యూ జె (ఐజెయూ) నాయకులు పాల్గొన్నారు.

# గద్వాల నూతన ఆర్డీవో గా బాధ్యతలు స్వీకరించిన ఎల్. అలివేలు



గద్వాల జూన్ 2 (వుదయం ప్రతినిధి) గద్వాల డివిజన్ నూతన ఆర్డీవో గా సోమవారం రోజున ఎల్. అలివేలు బాధ్యతలు స్వీకరించారు. గత కొన్ని నెలలుగా ఖాళీగా ఉన్న గద్వాల డివిజన్ ఆర్డీవో పోస్టులో ప్రభుత్వం బదిలీపై ఆమెను నియమించడం జరిగినది. ప్రస్తుతం అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న భూసేకరణ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసరావు నుండి ఆమె బాధ్యతలను సేకరించారు. ఇంతకు క్రితము వరంగల్ జిల్లా గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ లో డిప్యూటీ కలెక్టర్ గా విధులు నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ని మర్యాదపూర్వకంగా కలిసి పూల బోకెను అందజేశారు.

# అరుణాచల్‌లో వరదలు.. రంగంలోకి దిగిన ఎయిర్‌ఫోర్స్

ఈశాన్య రాష్ట్రంలో మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వరదలు పోటెత్తాయి. దీంతో అరుణాచల్ ప్రదేశ్‌లోని పలు లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. ఆ రాష్ట్రంలోని బోజీర్ నదిలోకి భారీస్తాయిలో వరద నీరు చేరడంతో ఉధృతంగా ప్రవాహిస్తుంది. దీంతో మైదాన ప్రాంతాలకు కొండ ప్రాంతాలకు రాకపోకలు నిలిచిపోయాయి. పలువురు ప్రజలు వరదలో చిక్కుకుపోయారు. దీంతో ఆ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర సాయాన్ని కోరింది. దీంతో యుద్ధ ప్రాతిపదికన ఇండియన్ ఎయిర్ ఫోర్స్ దళం రంగంలోకి దిగింది. ఆ రాష్ట్ర విపత్తు దళం, ఎయిర్ ఫోర్స్ సేనలు కలిసి బాధితులను కాపాడానికి సోమవారం తెల్లవారుజామును సంయుక్త ఆపరేషన్స్ చేపట్టాయి. 14 మంది వరద బాధితులను రెస్క్యూ టీం సురక్షిత ప్రాంతాలకు తరలించింది. నిన్న కురిసిన భారీ వర్షాలకు సెప్పా అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని కొండచరియలు విరిగిపడి ఏడుగురు మృతి చెందిన విషయం తెలిసిందే. రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి మేరకు కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో ఉదయానే వరద బాధితుల రక్షణ కోసం రాష్ట్ర విపత్తు దళంతో సంయుక్త ఆపరేషన్ చేపట్టామని డిఫెన్స్ పిఆర్ఓ గౌహతి పేర్కొన్నారు. తీవ్రమైన వరదల కారణంగా ప్రధాన భూభాగం నుండి తెగిపోయిన వారిని %ఖాఖీ వీఱ%-17 హెలికాపర్ ద్వారా సురకితంగా తరలించామన్నారు.

# ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పురస్కారాల అందజేత...

**ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**



జగిత్యాల జూన్ 02 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణ పద్మనాయక మినీ కళ్యాణ మంటపంలో వెలమ సంక్షేమ మండలి జగిత్యాల వారి ఆధ్వర్యంలో 2024–25 విద్యా సంవత్సరానికి ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలను అందజేసి అభినందించిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని దానాల కన్నా విద్యా దానం గొప్పదని ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలను అందజేయడం అభినందనీయమని మరింత చదువుకోవడానికి ఉత్సాహం పొందుతారన్నారు సమాజంలో అన్ని వర్గాలతో కలిసి ఉండే వ్యక్తిత్వం వెలమ కులస్తులదన్నారు విద్య ద్వారానే అన్ని రంగాల్లో రాణించే అవకాశం ఉంటుందని చదువులో రాణించి ఆర్థికంగా ఇబ్బంది పడుతూ ఉన్న వారికి తన వంతుగా సంఘం తరపున సహకారం ఉంటుందన్నారు విద్య తోనే నేటి సమాజంలో గౌరవం పొందుతారన్నారు ఈ కార్యక్రమంలో వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆయిల్నేని సాగర్ రావు ప్రధాన కార్యదర్శి వేణు గోపాల్ రావు మాజీ అధ్యక్షులు పురుషోత్తం రావు రామచందర్ రావు సుధాకర్ రావు నరేందర్ రావు వేణు గోపాల్ రావు కార్యవర్గ సభ్యులు వెలమ సంక్షేమ సంఘం కుల భాందవులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ఆర్ కే పి లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు...




రామకృష్ణాపూర్/జూన్ 02(వుదయం ప్రతినిధి) 11వ,రాష్ట్ర ఆవిర్భావం సందర్భంగా క్యాతనపల్లి మున్సిపాలిటీలో సోమవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ గద్దె రాజు,మున్సిపల్ సిబ్బంది,పట్టణ పోలీస్ స్టేషన్ యందు ఎస్సై జి. రాజశేఖర్,పోలీస్ సిబ్బందితో,పలు ప్రభుత్వ పాఠశాలలోనీ ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఆవిష్కరించారు .కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు పల్లెరాజు అమర వీరుల స్తూపం వద్ద అమరులకు నివాళులు అర్పించి,తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలాలు వేసి,పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు .బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షుడు కంబాగోని సుదర్శన్ గౌడ్ అమరవీరుల స్తూపంవద్ద అమరులకు నివాళులు అర్పించారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలతో నివాళులఆర్పించి, పార్టీ కార్యాలయంలోని జెండాను ఆవిష్కరించారు. సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్ రాజీవ్ చౌక్ వద్ద సిపిఐ జెండాను ఆవిష్కరించారు. ప్రెస్ క్లబ్ క్యాతన పల్లి ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షుడు ఆరెంధ స్వామి అమరవీరుల స్తూపం వద్ద అమర వీరులకు నివాళులు అర్పించారు. పట్టణంలోని వివిధ రాజకీయ పార్టీలనాయకులు,మాజీ కౌన్సిలర్లు, కార్యకర్తలు,ఉద్యమకారులు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**పోలీస్ పరేడ్ మైదానంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించిన మంత్రి**
**ఎంతోమంది పోరాటాల వల్ల తెలంగాణ సాధించుకున్నాం**
**ప్రజల భవిష్యత్తు కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు**
**ఆడబిడ్డల సంక్షేమంలో భాగంగా ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం పథకం**
**నల్గొండ జిల్లా సర్వోతోముఖాభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులందరూ కలిసి పని చేద్దాం**
**రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**



నల్గొండ జూన్ 02(వుదయం ప్రతినిధి: నల్గొండ జిల్లా సర్వోతోముఖాభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులందరూ కలిసి పని చేద్దామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో భాగంగా సోమవారం ఆయన నల్గొండ పోలీస్ పరేడ్ మైదానంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం జిల్లా ప్రజలకిచ్చిన సందేశంలో తెలంగాణ రాష్ట్రం 11 సంవత్సరాలు పూర్తి చేసుకుని 12వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా జిల్లా, రాష్ట్ర ప్రజలందరికీ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంతోమంది పోరాటాల వల్ల తెలంగాణ సాధించుకోగలిగామని, తాను సైతం తెలంగాణ కోసం మంత్రి పదవికి రాజీనామా చేయడం జరిగిందని, నల్గొండ అంటే నమ్మకానికి ప్రతిరూపమని, పోరాటాల పొద్దుపొడుపు అని, అలాంటి నల్గొండలో పుట్టడం సంతోషమని అన్నారు. ప్రజల భవిష్యత్తు కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నదని, ఇందులో భాగంగానే తెలంగాణ రైజింగ్- 2047 పేరున పేదల సంక్షేమం కోసం సమగ్ర పాలసీలను రూపొందించిందని, ప్రపంచ స్థాయిలో తెలంగాణను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నదని తెలిపారు. ఆడబిడ్డల సంక్షేమంలో భాగంగా ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం పథకం కింద జిల్లాలో ఇప్పటివరకు నాలుగు కోట్ల అరవై నాలుగు లక్షల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేయగా, 203 కోట్ల 78 లక్షల రూపాయలు లబ్ధి చేకూర్చడం జరిగిందని, 500 రూపాయలకే ఎల్పిజి గ్యాస్ సిలిండర్ పథకం కింద రెండు లక్షల 34994 మంది లబ్ధిదారులకు 6 లక్షల 47 వేల సిలిండర్లు ఇవ్వగా, ప్రభుత్వం సబ్సిడీ కింద 18 కోట్ల 58 లక్షలు రూపాయలు ఇచ్చినట్లు చెప్పారు. మహిళలకు ఇందిరమ్మ ఇండ్లతోపాటు ,విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నామని, ఇందిరా మహిళ శక్తి పథకం కింద జిల్లా కలెక్టర్ కార్యాలయా ఆవరణలో మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభించుకున్నామని తెలిపారు. రుణమాఫీ కింద జిల్లాలో రెండు లక్షల 33,981 మంది రైతులకు రెండువేల 44.8 కోట్ల రూపాయల రుణమాఫీ చేశామని, రైతు భరోసా కింద ఈ యాసంగి లో ఇప్పటివరకు 4,33543 మంది రైతులకు సుమారు 414 కోట్ల రూపాయలు ఖాతాలో జమ చేయడం జరిగిందని, యాసంగి ధాన్యం సేకరణలో భాగంగా నల్గొండ [redacted] కొనుగోలు చేసి రాష్ట్రంలోనే రెండో స్థానంలో నిలిచామని, రైతులకు ఖాతాలలో 1210 కోట్ల రూపాయలను చెల్లింపులు చేసినట్లు చెప్పారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద భూమిలేని వ్యవసాయ కూలీలకు సాలినా 12 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసేందుకు గాను 25603 కుటుంబాలను గుర్తించడం జరిగిందని చెప్పారు. జిల్లాలో నాలుగు లక్షల 84210 మంది కుటుంబాలకు 997 చౌక ధర దుకాణాల ద్వారా ప్రతి ఒక్కరికి ఆరు జిల్లాలో చొప్పున 8 వేల 868 మెట్రిక్ టన్నుల సన్నబియ్యాన్ని అందిస్తున్నామని తెలిపారు. ఎస్సీ వర్గీకరణతో సామాజిక న్యాయం చేసామని, పారదర్శకంగా కుల గణన నిర్వహించి 42% రిజర్వేషన్లు ఇవ్వాలని నిర్ణయించడం జరిగిందని, యువతకు ఉపాధి కల్పించడంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా మూడు లక్షల కోట్ల పెట్టుబడులు సాధించడం జరిగిందని, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలలో భాగంగా, నల్గొండ జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో పాఠశాల ఏర్పాటు చేస్తున్నామని, నల్గొండ, మునుగోడు నియోజక వర్గాలలో ఈ పాఠశాలలకు శంకుస్థాపన కూడా చేయడం జరిగిందని, భవిత కేంద్రాలలో మౌలిక వసతులు మెరుగుపరిచేందుకు ఒక కోటి 20 లక్షలు అనుమతులు ఇచ్చామని, అన్ని పాఠశాలలకు మూడు లక్షల 54 వేల పాఠ్య పుస్తకాలు, 6 లక్షల 20వేల నోట్ పుస్తకాలు ఇచ్చామని, జిల్లాలో నాలుగు ఐటిఐ లను అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆరు కోట్ల 77 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్లుగా ఆధునికరించెందుకు టాటా టెక్నాలజీతో 31 కోట్ల5 లక్షలు, ప్రభుత్వం నాలుగు కోట్ల 74 లక్షల రూపాయల అత్యాధునిక మిషనరికి ఖర్చు చేసిందని, నల్గొండ ఐటిఐ ప్రాంగణంలో 20 కోట్ల రూపాయలతో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు.

# రైతు రుణమాఫీ రైతు భరోసా సాధన కోసం ఉద్యమం:బొంతు రాంబాబు

**-రైతు సంఘం జిల్లా కార్యదర్శి**



మధిర జూన్ 2 (వుదయం ప్రతినిధి) మధిర మండల స్థాయి రైతు సదస్సు సిరిపురం గ్రామంలో నిర్వహించడం జరిగింది. పాపినేని రామ నర్సయ్య అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అధ్యక్షులు బొంతు రాంబాబు మాదినేని రమేష్ లు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు లు అప్పులు బాధల నుండి విముక్తి చేయలేకపోతున్నాయి. ఎన్నికల వాగ్దానంలో చేసిన రైతు రుణమాఫీ చేయడంలో రైతు భరోసా అందించడంలో ప్రభుత్వాలు అలసత్వం ప్రదర్శిస్తున్నాయి. రైతాంగం పట్ల ప్రభుత్వం చూపిస్తున్న వివక్షకు వ్యతిరేకంగా రైతాంగం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్పొరేట్ కంపెనీలకు ఇస్తున్న రాయితీలు పెద్ద మొత్తంలో ఉన్నప్పటికీ సాధారణ రైతాంగానికి పేద ప్రజలకు చేయాల్సిన రుణమాఫీ అందించాల్సిన సబ్సిడీలను ఇవ్వడానికి ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవని చెప్పడం వట్టి బూటకమని అన్నారు. రైతాంగం ఐక్యంగా ఉద్యమించడం ద్వారానే ప్రభుత్వం యొక్క మెడలు వంచి రుణమాఫీ సాధించాలి అందుకు తెలంగాణ రైతు సంఘం నిర్వహించే పోరాటాల్లో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. రైతాంగమంతా తమ సమస్యలపై రాజకీయాలకతీతంగా ఐక్యమవ్వాలని పిలుపునిచ్చారు. ఈ రైతాంగ సదస్సులో డివిజన్ నాయకులు మడుపల్లి గోపాలరావు సంఘం జిల్లా నాయకులు కార్మిక సంఘం జిల్లా నాయకులు సేలం నరసింహారావు పడకంటి మురళి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు తేలపోలు రాధాకృష్ణ మహిళా సంఘం మండల అధ్యక్షులు గౌర రాజు ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కోర్టులో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలు





జయశంకర్ భూపాలపల్లి జూన్ 02(వుదయం ప్రతినిధి)తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలను సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టు ప్రాంగణములో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఆర్.దిలీప్ కుమార్ నాయక్ పోలీస్ గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలబోజు శ్రీనివాస చారి, ప్రధాన కార్యదర్శి వి.శ్రావణ్ రావు, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అనితవాని, పోక్సో కోర్టు స్పెషల్ పి.పి విష్ణువర్ధన్ రావు, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్స్ కంప అక్షయ, జి. ప్రియాంక, సీనియర్ న్యాయవాదులు కూనూరి సురేష్ కుమార్, భూక్యా రమేష్ నాయక్, సంగెమ్ రవీందర్, వేశాల రవీందర్, అశోక్ రెడ్డి, రజినీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అమరవీరుల త్యాగాలు మరువలేనివి

**భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ రాజ్ కుమార్ రెడ్డి**



నారాయణపేట టౌన్ జూన్ 2(వుదయం ప్రతినిధి)తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన తొలి, మలిదశ ఉద్యమాల్లో వందలాదిమంది అమరులయ్యారని, వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్క పౌరుడు కంకణ బద్ధులై పని చేయాలని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కే.రాజ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర 11వ అవతరణ దినోత్సవం సందర్భంగా నారాయణపేట జిల్లా కేంద్రంలోని శాసనపల్లి రోడ్డులో ఉన్న భీష్మరాజ్ ఫౌండేషన్ కార్యాలయ ఆవరణలో సోమవారం జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన మలిదశ ఉద్యమంలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారులను రాజ్ కుమార్ రెడ్డి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తమ ప్రాణాలను ఫణంగా పెట్టిన అమరవీరుల త్యాగాలు మరువలేనివని కొనియాడారు. ప్రతిఒక్కరూ తెలంగాణ అమరవీరుల ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు, ప్రజలకు మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మలిదశ ఉద్యమకారులు సరబ్ నాగరాజు, రాంరెడ్డి, లక్ష్మారెడ్డి, రాంరెడ్డి, మోహన్, రాఘవేందర్ గౌడ్, రంగయ్య గౌడ్, రాజప్పగౌడ్, ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, బాలాజీ, మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నర్సింహనాయుడు, రుద్రారెడ్డి, ఎం.సంతోష్, శివరాజ్, వై.సంతోష్, మన్నె గోపాల్, నందుకుమార్, నాగురావు, అశోక్, శ్రీనివాస్, వెంకటరావు, నర్సింహులు, హరికృష్ణ ప్రభూజీ, స్పోర్ట్స్ అధికారి వెంకటేష్ శెట్టి, మాస్టర్లు తిమ్మప్ప, అశోక్, అధిక సంఖ్యలో కరాటే విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

# ఆర్ట్స్ కళాశాలలో రాష్ట్ర అవతరణ వేడుక



హనుమకొండ, జూన్ 02(వుదయం జిల్లా ప్రతినిధి) : తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ఒక ఆదర్శవంతమైన రాష్ట్రంగా ముందుకు పోవాలంటే మనమందరం కలిసికట్టుగా పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె అన్నారు. తెలంగాణలో వ్యవసాయ రంగం పారిశ్రామిక రంగం విద్యా వైద్య రంగాలు కూడా పురోగమిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ వైస్ ప్రిన్సిపాల్ రెహ్మాన్ కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కమిషనరేట్‌లో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



హనుమకొండ, జూన్ 02(వుదయం జిల్లా ప్రతినిధి) : వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో తెలంగాణ రాష్ట్ర ఆవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ముఖ్య అతిథిగా హజరయి కమిషనరేట్ కార్యాలయ అవరణలో జాతీయ జెండా ఆవిష్కరించి జాతీయ గీతాన్ని అలపించారు. అనంతరం పోలీస్ కమిషనర్ కమిషనర్ చేతుల మీదుగా చిన్నారులతో పాటు పోలీస్ సిబ్బందికి మిఠాయిలను అందజేసి రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమములో సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా, అదనపు డిసిపిలు సురేష్‌కుమార్,రవి, ప్రభాకర్ రావుతో పాటు ఏసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఆర్.ఐలు ఇతర విభాగాలకు చెందిన పోలీస్ మరియు పరిపాలన సిబ్బంది పాల్గొన్నారు

# వితంతువుల పెన్షన్ నిలిపివేసిన దెందుకూరు టీజీపీ బ్యాంక్ మేనేజర్

**10 నెలల నుండి పెన్షన్ ఆపుచేసిన బ్యాంక్ మేనేజర్ పై చర్యలు తీసుకోండి**
**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క న్యాయం చేయాలని విజ్ఞప్తి**

మధిర జూన్ 2 (వుదయం ప్రతినిధి) : తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ పెన్షన్ దారులకు పెన్షన్ ఇవ్వకుండా నిలిపివేసి పది నెలల నుండి ఇబ్బందులకు గురి చేస్తున్న ఘటన ఖమ్మం జిల్లా మధిర మండల దెందుకూరు గ్రామంలోచోటుచేసుకుంది.ఆలస్యంగా వెలుగులోకి వచ్చి ఈ ఘటనపై బాధితులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.మండల పరిధి దెందుకూరు గ్రామానికి చెందిన కొత్తపల్లి సుధా, పగిడిపల్లి కాంతమ్మ,భర్తలు వివిధ కారణాలతో మృతి చెందగా వీరికి వితంతువుల పెన్షన్ గద్దల పున్నమ్మకి ఒంటరి మహిళ పెన్షన్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుంది దీంతో వారు పెన్షన్ పైనే నివసిస్తున్నారు.అయితే దెందుకూరు తెలంగాణ గ్రామీణ వికాస బ్యాంక్ (టీ.జి.బి)మేనేజర్ తీరుతో ఇల్లు గడవక పస్తులు ఉంటున్నామని బ్యాంక్ మేనేజర్ రకరకాల కొర్రీలు పెట్టి మా పెన్షన్ ఆపివేశారని వారు ఆవేదన చెందారు.అంజలి డ్వాక్రా గ్రూపులో సభ్యులుగా ఉన్న మేము ఒకరిద్దరు కట్టకుంటే వాళ్లు డబ్బులు కట్టేంతవరకు మీ పెన్షన్ ఆఫ్ చేస్తున్నామని బ్యాంక్ మేనేజర్ మమ్మల్ని వేధిస్తూ పెన్షన్ ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని కన్నీటి పర్వతమయ్యారు.బ్యాంకు కి వెళ్లి మేము బ్యాంకు కి ఎటువంటి బాకీ లేమని మాకు పెన్షన్ ఇవ్వాలని దండాలు పెట్టిన మీ గ్రూపు సభ్యులు ఓ ఇద్దరూ డబ్బులు కట్టాలి ఆ డబ్బులు కట్టించండి లేదా బయటికి వెళ్లిపోండని దురుసుగా మాట్లాడుతున్నాడని చెప్పుకొచ్చారు.స్థానిక శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క ప్రజా ప్రభుత్వం వితంతువులకు,ఒంటరి మహిళలకు ఇస్తున్న పెన్షన్ ని పెన్షన్ లబ్ధిదారులమైన మేము పెన్షన్ తీసుకోకుండా పెన్షన్ ఆఫ్ చేసిన టీజీబీ బ్యాంక్ మేనేజర్ తీరుపై చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు.



# జిల్లా కలెక్టరేట్ లో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**-జాతీయ జెండాను ఎగురవేసిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

హనుమకొండ, జూన్ 02 (వుదయం జిల్లా ప్రతినిధి) : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను హనుమకొండ జిల్లా కలెక్టరేట్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. కలెక్టరేట్ ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఎగురవేశారు. పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. త్రివర్ణ పతాకం ఆవిష్కరణ అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ స్వరాష్ట్రం సాధించేందుకు పోరాడిన అమరవీరుల త్యాగాలను రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో స్మరించుకుంటున్నామని పేర్కొన్నారు. తెలంగాణ దేశంలోనే యంగెస్ట్ రాష్ట్రం అని, అన్ని రంగాల్లో రాష్ట్రం ముందుకెళుతుందన్నారు. ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు రాష్ట్రం అభివృద్ధికి సంక్షేమానికి మరింత కృషి చేసి దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా నిలపాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా స్కౌట్స్, గైడ్స్ కు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి అదనపు కలెక్టర్లు వై వి గణేష్, మేన శ్రీను, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.



# అమరుల త్యాగాలను స్మరించుకోవడం వారి త్యాగానికి మనం ఇచ్చే గొప్ప గౌరవం





జయశంకర్ భూపాలపల్లి జూన్ 02(వుదయం ప్రతినిధి) శుభకార్యం తలపెట్టేటప్పుడు దేవుడిని తెలంగాణ అమరుల త్యాగాలను స్మరించుకోవడం మన ధర్మం. అది వారి త్యాగానికి మనం ఇచ్చే గొప్ప గౌరవం అని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ కార్పోరేషన్ చైర్మన్ పొందెం వీరయ్య అన్నారు సోమవారం జిల్లా కేంద్రంలోని అమర వీరుల స్థూపానికి వద్ద రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ కార్పోరేషన్ చైర్మన్ పొందెం వీరయ్య, భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పికిరణ్ ఖరే.తెలంగాణ అమరవీరులకు నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. శుభకార్యం తలపెట్టేటప్పుడు దేవుడిని.తెలంగాణ అమరుల త్యాగాలను స్మరించుకోవడం మన ధర్మం. అది వారి త్యాగానికి మనం ఇచ్చే గొప్ప గౌరవం అన్నారు జై తెలంగాణ. ఇది నినాదం కాదు. యావత్తు తెలంగాణ ప్రజల శ్వాస అంతేకాదు.అస్తిత్వం, ఆరాటం, పోరాటం, ఆత్మగౌరవం, చైతన్యం, భావోద్వేగం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం అసువులు బాసిన త్యాగధనులకు వేల వేల వందనాలు. అరవై ఏండ్ల తెలంగాణ అస్తిత్వ ఉద్యమాల్లో వారి పోరాటం, అమరం.అజరామరం.. వారి త్యాగం.వారి త్యాగ స్ఫూర్తి నిరూపమానం. జీవితాన్ని త్యాగం చేయడమంటే మాటలు కాదు. అయినా ఏండ్ల తెలంగాణ కలను నిజం చేయడం కోసం వారు తమ తృణప్రాయంగా త్యజించారు.అన్నారు నావల్లనైనా తెలంగాణ రాష్ట్రం రావాలి అని విద్యార్థి శ్రీకాంతాచారి, పోలీసు కానిస్టేబుల్ కిష్టయ్య, సిరిపురం యాదయ్య, వేణుగోపాల్, యాదిరెడ్డిలాంటి వందలమంది ప్రాణాలర్పించారు అని గుర్తు చేశారు తెలంగాణ ఉద్యమంలో బలిదానాలు చేసుకుంది కేవలం 459 మందే అని గత ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. కానీ.. ఉవ్వెత్తున ఎగిసిపడ్డ ఉద్యమంలో 1200 మందికి పైగా ఉద్యమకారులు ప్రాణాలు అర్పించారని ఉద్యమకారులు చెబుతున్నారు.అమరుల త్యాగఫలమే తెలంగాణ రాష్ట్రం విలువైన ప్రాణాలర్పించిన అమరుల త్యాగాలను ఉజ్వలంగా స్మరించుకోవాలి.బిడ్డలను కోల్పోయిన ఆ కుటుంబాలను రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటుందని అన్నారు తెలంగాణ అమర వీరుల స్ఫూర్తితో. వారి ఆశయ సాధనకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని తెలిపారు వారు కలలు కన్న తెలంగాణ పునర్నిర్మాణానికి చిత్తశుద్ధితో కృషి చేస్తాం అని వందలాది అమరుల త్యాగఫలం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం. వారి స్ఫూర్తి నిత్యం మదిలో మెదిలేలా వీరుల త్యాగం భవిష్యత్ తరాలకు తెలిపేలా మనందరం సమిష్టి గా కృషి చేయాలిఅని కోరారు ఈ కార్యక్రమంలో అధికారులు నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలు

**-తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ బార్కస్ బాలుర-1 సిఓఈ జూనియర్ కళాశాలలో నిర్వహణ.**



హైదరాబాద్, బార్కాస్ జూన్ 2 (వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ బార్కస్ బాలుర -1 సి ఓ ఈ జూనియర్ కళాశాలలో సోమవారం ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఆచార్య జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి, జెండాకు వందనం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ సఫియా బేగం మాట్లాడుతూ ఎందరో మహావీరుల త్యాగం వలన మనం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి విద్యా, ఉద్యోగం, వైద్యం అన్ని రంగాల్లో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు నడుస్తుందని అన్నారు. గురుకుల పాఠశాలలు, కళాశాలలు, విద్య నిర్వహణలో తెలంగాణ రాష్ట్రం పెద్దపీట వేస్తుందని అన్నారు. అదేవిధంగా గురుకులల్లో ప్రభుత్వం కల్పించే ఉచిత విద్య, వసతి వినియోగించుకొని బాగా చదివి, ఉత్తమ ఫలితాలు సాధించి, దేశంలోని వివిధ రంగాలలో గురుకుల విద్యార్థులు డాక్టర్లుగా, ఇంజనీర్లుగా, లాయర్లుగా ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారని అన్నారు. ఇదేవిధంగా ఎప్పటికీ తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో అన్ని రంగాలలో ముందంజలో ఉండాలని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్స్, నాన్ టీచింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం



పెద్దపల్లి జిల్లా: జూన్, 2, (వుదయం) ప్రతినిధి: తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సోమవారం పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సీనియర్ జర్నలిస్టు బందెల రాజశేఖర్, వివిధ పత్రికలు, టీవీ ఛానళ్లలో పనిచేస్తున్న స్టాఫ్ రిపోర్టర్లు, సీనియర్ జర్నలిస్టులు, విలేకరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బందెల రాజశేఖర్ మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమంలో మరవీరులు చెల్లించిన త్యాగాలను ఎప్పటికీ మరువలేమని, వారి ఆశయాలను సాకారం సుకోవడమే మనందరి బాధ్యత అని తెలిపారు. ''తెలంగాణను సాధించడానికి పలు ఉద్యమాలు, ఆందోళనలు జరిగాయి. ఎన్నో నిరసన కార్యక్రమాల్లో జర్నలిస్టులు కూడా కీలకపాత్ర పోషించారు. అమరవీరుల త్యాగాలను గుర్తుచేసే ఈ కార్యక్రమం ప్రతి ఒక్కరిలో తెలంగాణ ఆత్మగౌరవాన్ని పెంపొందించాలి,'' అని పేర్కొన్నారు. అమరవీరులకు పుష్పాంజలి ఘటించి, తాము అనుసరించాల్సిన బాధ్యతలను మరోసారి చేసుకున్నారు. కార్యక్రమానికి హాజరైన విలేకరులు తెలంగాణ ఉద్యమపు స్ఫూర్తిని మరింత బలపర్చాలని, సమాజ సమస్యలను వెలికితీసే కర్తవ్యంలో ముందుండాలని సంకల్పం చేశారు.

# తోటి మిత్రునికి ఆర్థిక సహాయం అందజేత



జన్నారం, జూన్ 2(వుదయం విలేకరి) తోటి మిత్రునికి ఆర్థిక సహాయం అందజేసి మంచి మనసు చాటుకున్నారు ఎస్ఎస్సీ పూర్వ విద్యార్థులు. జన్నారం మండలంలోని గాంధీనగర్ కు చెందిన గుండారపు రాజేశం గత అక్టోబర్ లో జరిగిన ప్రమాదంలో గాయపడ్డారు. జన్నారం లోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 1998-1999 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న తోటి మిత్రులు ఆదివారం రోజున రాజేశం ఇంటికి వెళ్లి వైద్య ఖర్చుల కోసం 31000/- వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందించారు. ఈ సందర్భంగా తోటి మిత్రులు మాట్లాడుతూ మిత్రునికి సహాయం చేయడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మిత్రులు సీమల శ్రీనివాస్, రాజన్న యాదవ్, రఘు, రమేష్ గౌడ్, శివరామకృష్ణ, బండారు రాజకృష్ణ, సతీష్ చంద్ర, చంద్రమౌళి దేవేందర్, మురళి పాల్గొన్నారు.

# అనుకున్నంతా జరిగింది..

- వేడుకల వేళ కాంగ్రెస్ బీఆర్ఎస్ బాహాబాహీ
- డోర్నకల్లో ఇరుపార్టీల నాయకుల మధ్య తోపులాట
- ఒక రోజు ముందే చెప్పిన ,వుదయం
- ముందస్తు చర్యలు చేపట్టని అధికారులు



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్/( వుదయం ప్రతినిధి) డోర్నకల్: రాష్ట్ర అవతరణ వేడుకల వేళ మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండల కేంద్రంలో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య తోపులాట చోటుచేసుకుంది. ఓ సమయంలో ఇరు పార్టీల నాయకులు బాహబాహికి దిగటంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. దీంతో అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీసులు సైతం చేతులెత్తేసిన పరిస్థితి ఏర్పడింది. వివరాల్లోకి వెళితే.. రాష్ట్ర అవతరణ వేడుకల్లో భాగంగా కాంగ్రెస్ నాయకులు గాంధీ బొమ్మ సెంటర్ వద్ద ప్రభుత్వ కార్యక్రమాలు వివరిస్తూ ఆవిర్భావ వేడుకలు జరుపుకుంటున్నారు. అదే సమయంలో మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ తన పార్టీ శ్రేణులతో కలిసి ఎన్టీఆర్ బొమ్మ నుంచి ర్యాలీగా బయల్దేరారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉత్సవాలు జరుపుతున్న గాంధీ బొమ్మ సెంటర్ వైపునకు బీఆర్ఎస్ ర్యాలీ కొనసాగించారు. ఈ నేపథ్యంలో పోలీసులు వంద మీటర్ల దూరంలోనే అటు వైపునకు వెళ్లొద్దని, కాంగ్రెస్ శ్రేణులు ఉన్నాయని వేరే మార్గం సూచించగా, బీఆర్ఎస్ నాయకులు పోలీసులు మాటను పట్టించుకోకుండా కాంగ్రెస్ స్టేజీ వైపునకు బిగ్గరగా నినాదాలు చేస్తూ దూసుకొచ్చారు. ఈ క్రమంలో కాంగ్రెస్ నాయకులు సైతం బీఆర్ఎస్ ర్యాలీని అడ్డుకోగా, బీఆర్ఎస్ నాయకులు వారితో వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలో ఇరు పార్టీల నాయకులు, కార్యకర్తలు సంయమనం కోల్పోయి బాహాబాహికి దిగటంతో తోపులాట నెలకొంది. ఈ క్రమంలోనే మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ కార్యకర్తలతో కలిసి వారి రైల్వేస్టేషన్ సమీపంలోని వారి స్టేజీ వద్దకు ర్యాలీగా వెళ్లి పార్టీ జెండా ఆవిష్కరించారు. కాగా కాంగ్రెస్ నాయకులు సైతం మళ్లీ బీఆర్ఎస్ స్టేజీ వైపునకు వెళ్లేందుకు ప్రయత్నించగా స్థానిక సీఐ రాజేష్ నాయక్ కాంగ్రెస్ నాయకులను సముదాయించి ఘర్షణ జరగకుండా చర్యలు తీసుకున్నారు. ముందస్తుగానే సమాచారం ఉన్నా ఉత్సవాలకు సంబంధించి అధికారులు జాగ్రత్తలు తీసుకోకపోవటం సర్వత్రా చర్చనీయాంశమైంది

# జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

**జాతీయ పతాక ఆవిష్కరణ...**
**జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్**





జగిత్యాల జూన్ 02 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించారు జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించచారు అనంతరం ఎస్పీ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు పోలీసు అధికారులకు సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం అభివృద్ధి చెందడంలో రాష్టం కోసం జీవితాల్ని త్యాగం చేసిన అమరవీరుల పాత్ర ఎంతో ఉందన్నారు సమాజం ప్రశాంత వాతావరణం ఉన్నప్పుడే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేయడంలో పోలీస్ శాఖ సిబ్బంది మనస్పూర్తిగా కర్తవ్య నిర్వహణ చేయాలని అధికారులు సిబ్బంది క్రమ శిక్షణతో మరింత బాధ్యతగా పని చేసి రాష్ట్ర స్థాయిలో జాతీయ స్థాయిలో జిల్లాకు మంచి పేరు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు అనంతరం తెలంగాణ అమరవీరుల స్మారక చిహ్నం వద్ద పుష్పాంజలితో నివాళులు ఘటించారు ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ భీమ్ రావు డిఎస్పిలు వెంకటరమణ రఘు చందర్ రాములు రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్ వేణు ఇన్స్పెక్టర్ లు ఆరిఫ్ అలీ ఖాన్ వేణుగోపాల్ కృష్ణ రెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులు సిబ్బంది ఇతర సిబ్బంది హాజరయ్యారు

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ప్రత్యేక పూజలు.



**ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటిన ఆలయ పాలకవర్గం ఈవో**

కోరుట్ల జూన్ 02 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో కూడా అతి పురాతనమైన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో తేదీ 2 6 2025 సోమవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం దేవాలయంలో ఆలయ చైర్మన్ ఎతిరాజం నర్సయ్య కమిటీ సభ్యులు ఆలయ ఈవో ఏం విక్రమ్ లు ఆలయ ప్రాంగణంలో రెండు జంబి మొక్కలు రెండు మామిడి మొక్కలు రెండు తులసి మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఎతిరాజం నర్సయ్య ఈవో ఎం విక్రమ్ ఆలయ ధర్మకర్తలు నేతి శ్రీనివాస్ చిట్యాల పద్మ కట్కం దివాకర్ గుడికి రాములు కోట గంగాధర్ చిలువేరి విజయకుమార్ ఆలయ అర్చకులు బిర్నంది నర్సింహ చారి జూనియర్ అసిస్టెంట్ పేడిపల్లి నర్సయ్య భక్తులు తదితరులు పాల్గొన్నారు

# సొంతింటి కల నెరవేర్చుకోండి

**-జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి**



నారాయణపేట టౌన్ జూన్ 2(వుదయం ప్రతినిధి) పేదింటి వారి సొంత ఇంటి కల నెరవేరేందుకు ప్రభుత్వం పూర్తిగా పనిచేస్తుందని నారాయణపేట జిల్లా కలెక్టర్ శిక్త పట్నాయక్,ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి అన్నారు. స్థానిక మెట్రో గార్డెన్ ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన తెలంగాణ అవతరణ దినోత్సవ సందర్భంగా ప్రభుత్వం మంజూరు చేసిన ఇండ్ల మంజూరి పత్రాలను వారు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులను ఉద్దేశించి ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి మాట్లాడుతూ పేదవారు ఇల్లు నిర్మించుకోవాలంటే ఎన్నో రకాల కష్టాలు అనుభవించాలని అలాంటి కష్టాలను కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టిలో ఉంచుకొని ప్రతి నిరుపేద ఇల్లు నిర్మించుకోవాలని ఉద్దేశంతో ఐదు లక్షల రూపాయలను మంజూరు చేసిందని వీటితో వారు శాంతింటి కల నెరవేరినట్లు అవుతుందని అన్నారు. ప్రస్తుతం ఇల్లు మంజూరి కాని వారు నిరాశ పడవద్దని రెండో విడతల సైతం ఇల్లు మంజూరు అవుతాయని అప్పుడు వారికి మంజూరు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి, వైస్ చైర్మన్ కొనంగేరి హనుమంతు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బండి వేణుగోపాల్,సరాఫ్ నాగరాజు, ఆర్టీవో సభ్యులు పోషల్ రాజేష్ లతోపాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు.

**జాతీయ జెండాను ఆవిష్కరించిన భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మల్యాల మారుతి**



కోరుట్ల జూన్ 02 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో మండల పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ చేపట్టారు ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల అధ్యక్షులు మల్యాల మారుతి మాట్లాడుతూ నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష 60 ఏళ్ల ఆరాటం ప్రజల అస్తితపు ఆత్మ గౌరవ పోరాటం ఈ తెలంగాణ అని అమరవీరుల పోరాట ఫలితంగా చిన్నమ్మ సుష్మా స్వరాజ్ వంటి ఎందరో మహనీయుల యోగ దానంతో స్వరాష్టమై పులకించిన పుడమితల్లి తెలంగాణ అని మహనీయుల ఆశలతో ఆశయ సిద్ధికే అమరుల ఆత్మ ఫలితంగా అవతరించిన నేల నా తెలంగాణ అన్నారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు రాచమడుగు వెంకటేశ్వరరావు బద్రి సత్యం బండ అంజయ్య గాంధారి శ్రీనివాస్ కథలాపూర్ మహేష్ కాసోజు ప్రతాప్ గడ్డం జీవన్ రెడ్డి మల్యాల శ్రీకర్ మహేష్ మేకల రాజేష్ భూమేష్ శివ గంగ మల్లయ్య శ్రీహరి మహేష్ జలంధర్ రాజేష్ వినయ్ గణేష్ సాయి రెడ్డి రాజారెడ్డి సహకారం తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు.

**జాతీయ జెండాను భారత రాష్ట్రపతి జెండాను ఆవిష్కరించిన విద్యాసాగర్ రావు**



కోరుట్ల జూన్ 02 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా మెట్పల్లి కోరుట్ల పట్టణంలోని భారత రాష్ట్ర సమితి కార్యాలయంలో జాతీయ జెండాను భారత రాష్ట్ర సమితి పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో పాల్గొన్న భారత రాష్ట్రపతి జగిత్యాల జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరులైన వారందరికీ నివాళులర్పిస్తున్నామని ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అన్నారు రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రం మరింతగా అభివృద్ధి సాధించాలని రాష్ట్ర ప్రజలందరూ కేసీఆర్ ముఖ్యమంత్రిగా కావాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో పలువురు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు మాజీ కౌన్సిలర్లు భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# భూభారతి చట్టం-2025 అమలు కోసం రెవెన్యూ సదస్సులు



పెద్దపల్లి జిల్లా: జూన్, 2 (వుదయం) ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికీ, భూభారతి చట్టం-2025 మరియు భూభారతి నియమావళి-2025 అమలు కోసం జూన్ 3, 2025 నుండి రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించేందుకు ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ కార్యక్రమం ద్వారా భూమి సమస్యలు లేని రాష్ట్రాన్ని నిర్మించేందుకు ప్రయత్నాలు వేగవంతం చేయనున్నారు. పెద్దపల్లి డివిజన్‌లోని అన్నీ మండలాల రెవెన్యూ గ్రామాల్లో జూన్ 3 నుండి జూన్ 20, 2025 వరకు ఈ సదస్సులు నిర్వహించబడతాయి. ఈ సందర్భంగా అధికారులు గ్రామాల వారీగా సందర్శించి రైతుల భూసమస్యలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించనున్నారు. రైతులు తమ భూసమస్యలకు సంబంధించిన పూర్తి వివరాలు, ఆ ద.ా ం ఎ (తా ల ు సమర్పించవలసినదిగా ఈ ప్రకటన ద్వారా తెలియజేయడం జరుగుతోంది. రెవెన్యూ సదస్సుల షెడ్యూల్, గ్రామాల వారీగా మరియు పర్యటించే అధికారుల బృందాల వివరాలను ప్రకటించడం జరిగింది. రైతులందరూ సదస్సులను సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని అధికారులు సూచించారు.

# కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.



కోరుట్ల జూన్ 02 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది దినోత్సవం సందర్భంగా సోమవారం కథలాపూర్ మండల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితి నాగరాజ్ జాతీయ జెండా ఆవిష్కరణ చేసి తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్స్ పంపిణి చేసి ఒకరికి ఒకరు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితి నాగరాజు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి అజీమ్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ శుభాకాంక్షలు తెలియజేస్తూ నాలుగు కోట్ల ప్రజల కలను నెరవేర్చుతూ తెలంగాణను అందించినటువంటి సోనియా గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు ఈకార్యక్రమంలో కథలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుంద్ర నారాయణరెడ్డి వైస్ చైర్ పర్సన్ పులి శిరీష హరి ప్రసాద్ కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు వేగ్యారపు శ్రీహరి రాష్ట్ర ఫిషర్మెన్ కార్యదర్శి కల్లెడ గంగాధర్ మండల కార్యవర్గ సభ్యులు జవాజి రవి ఎస్సీ సెల్ అధ్యక్షులు పంబాల శంకర్ బీసీ సెల్ అధ్యక్షులు లింగ గౌడ్ సీనియర్ నాయకులు వెలిచాల సత్యనారాయణ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి రాధాకృష్ణ మండల సోషల్ మీడియా కన్వీనర్ కూన అశోక్ వాకిటి రాజారెడ్డి భూపెల్లి సాయబు తలారి మోహన్ అంగ మహేష్ ఆకుల సత్యనారాయణ ఎండీ మొయినోద్దీన్ తిరుపతి రంజిత్ అరుణ్ అంజా గౌడ్ మండల గ్రామ స్థాయి కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు.

**జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్**



జగిత్యాల జూన్ 02 (వుదయం ప్రతినిధి) జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల (జూన్ 1వ తేది నుండి 30 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ తెలిపారు దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు.రాస్తా రోకోలు నిరసనలు ర్యాలీలు పబ్లిక్ మీటింగ్ లు సభలు సమావేశాలు నిర్వహించరాదన్నారు శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పి సూచించారు కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు

# సీనియర్ సిటీజన్స్ ఆధ్వర్యంలో తెలంగాణ అవతరణ దినోత్సవ సంబరాలు.



జగిత్యాల జూన్ 02 (వుదయం ప్రతినిధి) తెలంగాణ అల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం తెలంగాణ అవతరణ దినోత్సవం సంబరాలు నిర్వహించారు ఈసందర్భంగా అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ జాతీయ పతాకాన్ని సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ ఆవరణలో ఆవిష్కరించారు అనంతరం తెలంగాణ ఉద్యమంలో ఉద్యమించిన టీ ఉద్యోగుల జేఏసి జిల్లా చైర్మన్ మిర్యాల నాగేందర్ రెడ్డి కో చైర్మన్ ట్రెసా జిల్లా అధ్యక్షులు ఎండి వకీల్ పెన్షనర్స్ జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ నాల్గవ తరగతి ఉద్యోగుల జిల్లా అధ్యక్షురాలు కే అరుణ సీనియర్ సిటీజన్స్ సెక్షన్ అసిస్టెంట్ పద్మజ రిటైర్డ్ తహశీల్దార్ పి హన్మంత రెడ్డి సిటీజన్స్ నేతలు అత్తినేని రాజ మల్లయ్య కేసెట్టి ప్రసాద్ ఆలిశెట్టి నారాయణ నాయిని సంజీవ రావు నీలగిరి జగదీశ్వర్ రావు మేరుగు సత్యనారాయణ ఎండి యాకూబ్ నక్క ఇంద్రయ్య దేవేందర్ రావు రాపర్తి రాజేశం వీరారెడ్డి గంగం జలజ లతో సహా 16 మందిని ఆర్డీవో పి మధుసూదన్ చేతుల మీదుగా సన్మానించారు అనంతరం హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ 1969 లో తాను జగిత్యాల డివిజన్ తెలంగాణ విద్యార్థి సంఘం అధ్యక్షులుగా ఉద్యమాన్ని ఉదృతం చేశామన్నారు.ఎన్నో సార్లు అరెస్ట్ జైలుకు గురయ్యామన్నారు కరీంనగర్ కలెక్టరేట్ పై తెలంగాణ జెండా ఆవిష్కరించిన క్రమంలో పోలీసుల లాఠీ దెబ్బలకు గురై 15 రోజులు ఆస్పత్రి పాలయ్యామని వారం రోజులు జైలు శిక్షకు గురయ్యామని తొలి మలి దశ ఉద్యమాల్లో ట్రెసా జగిత్యాల డివిజన్ అధ్యక్షులుగా ఎండి.వకీల్ కార్యదర్శి గా డివిజన్ వ్యాప్తంగా పలు ఉద్యమాల్లో పాల్గొన్నామని కోరుట్ల నియోజకవర్గంలో 42 రోజుల సమ్మె లో చిరుద్యోగులకు అప్పటి ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు 6 లక్షల రూపాయలు ఇవ్వగా ఎండి వకీల్ టీఎన్జీఓ అధ్యక్షులు హన్మంత రెడ్డి ల సహకారంతో అందజేశామని గుర్తు చేశారు ఉద్యమ సమయంలో ఉద్యోగుల గౌరవాధ్యక్షులుగా ఉన్న నా ఇంటిపై పోలీసులు అర్ధరాత్రి దాడి చేసి అక్రమంగా అరెస్ట్ చేసి ఒక రోజు స్టేషన్ లో ఉంచి బైన్డ్ ఓవర్ చేశారని పేర్కొన్నారు ఈ కార్యక్రమ సంబరాల్లో సీనియర్ సిటీజన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం కోశాధికారి వేల్ముల ప్రకాష్ రావు ఉపాధ్యక్షులు పిసి హన్మంత రెడ్డి ఎండి యాకూబ్ ఆర్గనైజింగ్ కార్యదర్శులు పి ఆశోక్ రావు కె సత్యనారాయణ నాయకులు కొక్కుల నారాయణ నక్క ఇంద్రయ్య జిల్లా డివిజన్ వివిధ మండల గ్రామాల సీనియర్ సిటీజేన్స్ పెన్షనర్స్ ప్రతినిధులు పాల్గొన్నారు

# పేదప్రజలకు అందని ప్రభుత్వ సంక్షేమ పథకాలు

**-ఇందిరమ్మ ఇండ్లు రాజీవ్ యువ వికాసం అర్హులకే ఇవ్వాలి.**
**-సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేశ్ డిమాండ్.**



హుస్నాబాద్ జూన్ 02 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్ల స్థలాలు రాజీవ్ యువ వికాసం వంటి సంక్షేమ పథకాలు పేదలకు అందడం లేదని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్ అన్నారు.సోమవారం నాడు హుస్నాబాద్ పట్టణంలోని అనభేరి,సింగిరెడ్డి అమరుల భవన్ వద్ద తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా త్రివర్ణ పతాకాన్ని గడిపె మల్లేశ్ ఎగురవేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధనకోసం అనేక పోరాటాలు ఉద్యమాలు జైళ్ల పాలై సాధించుకున్న యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు, మెట్ట ప్రాంతాలకు నీళ్ళు నిధులు అందడం లేదని సంక్షేమ పథకాలు పేదలకు అందించడంలో పాలకులతో పాటు సంబంధిత అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని గత బిఆర్ఎస్ పాలనలో ఇలాగే జరిగి నేడు అధికారం కోల్పోయారని కాంగ్రెస్ ప్రభుత్వం అదే కోవలో పనిచేస్తోందని దుయ్యబట్టారు.కాంగ్రెస్ ప్రభుత్వం పాలన తీరు మేరుగుపడి సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇండ్లు, నిరుపేదలకు ఇంటి స్థలాలు రాజీవ్ యువ వికాసం వంటి సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు అందించేందుకు ఎన్నికల హామీలు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ ఉద్యమ కారుల కోసం 6 గ్యారంటీల అమలులో భాగంగా వెంటనే అమలు చేసేందుకు చర్యలు చేపట్టాలని గడిపె మల్లేశ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జాగీర్ సత్యనారాయణ,జిల్లా కౌన్సిల్ సభ్యులు ఐలేని సంజీవరెడ్డి,ఏగ్గొజు సుదర్శనాచారి, భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జనగాం రాజ్ కుమార్. సిపిఐ నాయకులు అయిలేని మల్లారెడ్డి,జంగ విజయ,మౌటం బాలయ్య,పెద్ది నిర్మల ఎండీ అక్బర్,అంకుశావలిరైతు సంఘం పట్టణ అధ్యక్షులు కాల్వల ఎల్లయ్య,దొంతరాబోయిన రాజవ్వ,రజిత,కందుకూరి శ్రీనివాస్ దండుగుల ఎల్లయ్య పాల్గొన్నారు. అనంతరం సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో హుస్నాబాద్ కు చెందిన రోళ్ళ భాగ్యలక్ష్మి సిపిఐలో ప్రాథమిక సభ్యత్వం తీసుకోని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్, టౌన్ ఇంచార్జి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జాగీర్ సత్య నారాయణ సమక్షంలో కండువా కప్పుకోని సిపిఐలో చేరి హుస్నాబాద్ ప్రాంతంలో సిపిఐ బలోపేతం కోసం కృషి చేస్తానని రోళ్ళ భాగ్యలక్ష్మి తెలిపారు.

# పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

**జాతీయ జెండాను ఎగురవేసిన పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్**




కోరుట్ల జూన్ 02 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదకొండు సంవత్సరాలు పూర్తైన సందర్భంగా నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలో సోమవారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ల ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు ఈసంధ్భంగా స్థానిక పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ జాతీయ జెండాను ఆవిష్కరించి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు ఈకార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ తో పాటు మ్యాకల నర్సయ్య నాజుముద్దీన్ దండవేని వెంకట్ ఎంబేరి సత్యనారాయణ చిటిమెల్లి రంజిత్ గుప్తా అన్నం అనిల్ ఆడెపు మధు ఎంబేరి నాగభూషణం పుప్పాల ప్రభాకర్ అన్వార్ ఎలిశెట్టి భూమారెడ్డి జిందమ్ లక్ష్మి నారాయణ రిజ్వాన్ ఎతిరాజం నర్సయ్య అక్బర్ సోగ్రాభి ఖయ్యుమ్ వసీం శ్రీరాముల అమరేందర్ పసుల కృష్ణప్రసాద్ చిలువేరి విజయ్ కట్కమ్ దివాకర్ కోట గంగాధర్ నేమూరి భూమయ్య గద్దం కిరణ్ చిట్యాల లక్ష్మీనారాయణ తెడ్డు విజయ్ రహీం మొగిలి డాక్టర్ రమేష్ దర్శనాల రాజు తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

**-జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



నల్గొండ జూన్ 02(వుదయం ప్రతినిధి): ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపాతి అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సోమవారం కేవలం 15 మంది ఫిర్యాదుదారులు మాత్రమే ఫిర్యాదులను సమర్పించగా, ఆ ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు ఫిర్యాదును పంపిస్తూ సాధ్యమైనంత త్వరగా ఫిర్యాదులు పరిష్కరించాలని ఆదేశించారు. ముఖ్యంగా ఫిర్యాదుదారుకు పరిష్కారాన్ని తెలియజేయాలని, ఒకవేళ ఫిర్యాదు పరిష్కారం కాకపోతే ఎందుకోసం కాలేదో ఆ వివరాలను సైతం తెలియజేయాలని, అలాగే కలెక్టర్ కార్యాలయంలోని ఫిర్యాదుల విభాగానికి సైతం వెంటనే ఫిర్యాదు పరిష్కారం పై తెలియజేయాలని చెప్పారు. మండల, గ్రామస్థాయిలో సైతం ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాల్సిందిగా ఆమె ఆదేశించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్, తదితరులు ఫిర్యాదులను స్వీకరించారు.

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా

**జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే విజయుడు**



అలంపూర్ జూన్ 2 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల్ జిల్లా అలంపూర్ చౌరస్తా - ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే విజయుడు సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భారతదేశ జాతీయ జెండా ను ఆవిష్కరించారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు ఎన్నో పోరాటాల తర్వాత తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని, స్వరాష్ట్ర సాధనకోసం 1969 నుండి పోరాటాన్ని ప్రారంభిస్తే 2014లో ఆ కల నెరవేరిందని అంటే నాలుగు దశాబ్దాలకు పైగా పోరాట ఫలితమే ఇప్పుడున్న తెలంగాణ రాష్ట్రం అని అన్నారు. తెలంగాణ సాధన కోసం ఎన్నో ఉద్యమాలు జరిగాయని తెలిపారు. ఈ పోరాటంలో ఎందరో ప్రాణత్యాగాలు చేసారని ఎన్నో రాజకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయని, ఇలా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు వెనక చాలా చరిత్ర దాగివుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి: కలెక్టర్ కోయ శ్రీహర్ష



పెద్దపల్లిజిల్లా: జూన్, 2, (వుదయం) ప్రతినిధి:పైలెట్ గ్రామాల్లో మొదటి విడత మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. సోమవారం కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో రూమ్ నెంబర్ 224 లోని పీ.డి హౌసింగ్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తోందని, నిర్మాణ పనులను పర్యవేక్షించేందుకు ప్రాజెక్టు డైరెక్టర్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పైలెట్ గ్రామాల్లో ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనుల వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలని సూచించారు. లబ్ధిదారులను ప్రోత్సహించడానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.రెండవ విడత కింద మంజూరైన ఇండ్లకు ప్రొసీడింగ్స్ పంపిణీ చేసిన లబ్ధిదారుల కోసం పంచాయతీ కార్యదర్శులతో కలసి మార్కింగ్ చేయాలని, నిర్మాణ పురోగతిని ఆధారంగా చేసుకుని బిల్లులు త్వరగా అందేలా చూడాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి. గంగయ్య, ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజేశ్వర్, హౌసింగ్ విభాగం ఏఈలు, సిబ్బంది, ఇతర అధికారులు

# ఎంటెరోటాక్సేమియా యా/చిటుక వ్యాధి నివారణ టీకాలు...



మెట్ పల్లి జూన్ 02 (వుదయం విలేఖరి) మేట్పల్లి మండలం చౌలమద్దిలో ఎంటెరోటాక్సేమి యా/చిటుక వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగిందని మండల పశువైద్యాధికారి డాక్టర్ కొమ్మెర మనీషా పటేల్ తెలిపారు ఈ వ్యాధి క్లాస్ట్రీడియం పేర్ఫిరినిజెన్స్ (టైప్ డి) అను బ్యాక్టీరియా వలన గొర్రెలు మేకల్లో వచ్చే అతి తీవ్రమైన ప్రాణాంతకమైన వ్యాధి అని ఇది జీర్ణ వ్యవస్థలో ఉండే ఒక సాధారణ బ్యాక్టీరియా ఈ వ్యాధి ఎక్కువగా సంవత్సరం లోపు గొర్రెలలో ఎక్కువగా సోకుతుంది ఇది వర్షాకాలం ప్రారంభంలో వచ్చే లేత/పసక గడ్డిని (ఫైబర్ తక్కువ ఉన్న గడ్డి) గొర్రెలు ఎక్కువ మేయడం వల్ల ప్రేగులలో ఆహారం జీర్ణం కాక అలాగే వుండిపోవడం వల్ల ఈ బ్యాక్టీరియా ఎప్సిలాన్ అనే విషాన్ని ఉత్పత్తి చేసి రక్తం నుండి మెదడు కి చేరడం ద్వారా గొర్రెలు చనిపోతాయి వ్యాధి సోకిన గొర్రెలో ఏ లక్షణాలు కనపడకుండా ఉన్నట్టుండి చిటికెలో చనిపోవడం జరుగుతుంది అందువల్ల చిటుక రోగం అని కూడా అంటారు కొన్ని సందర్భాలలో మరణించే ముందు వ్యాధి సోకిన గొర్రెలలో విరేచనాలు కండరాలు కొట్టుకోవడం అధిక శ్వాసకోశ ఇబ్బందులు కోమ వంటి లక్షణాలు వుండి ఒక గంట వ్యవధిలోనే గొర్రెలు చనిపోతుంటాయి

**-గొర్రెల కాపరులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు**

గొర్రెలకు ఎక్కువ పచ్చిగడ్డి మేయకుండా 25శాతం పొట్ట ఖాళీగా ఉండేలా చూడాలి అలాగే పచ్చిగడ్డితో పాటు ఎండుగడ్డి అనగా పీచుపదార్థం ఎక్కువ ఉన్న వాటిని మేపడం ద్వారా ఈ వ్యాధి భారిన పడకుండా కాపాడుకోవచ్చు సంవత్సరం వయసున్న జీవాలను ప్రత్యేక శ్రద్ధ చూపాలి వ్యాధి సీజన్ ప్రారంభానికి 14 రోజుల ముందు గొర్రెలకు ఎంటెరోటాక్సేమి యా వ్యాక్సిన్ వేయించడం ద్వారా ఈ వ్యాధిని నివారించవచ్చునన్నారు అలాగే ఆ ప్రాంతంలో తీవ్రతని బట్టి ప్రతి 4 నెలలకు ఒకసారి టీకాలు వేయిస్తే కూడా వ్యాధి భారీన పడకుండా కాపాడవచ్చు ఈ టీకాలు ప్రభుత్వం మార్కెట్లో కూడా రైతులకు అందుబాటులో ఉంటుంది కావున గొర్రెల కాపరులు తప్పకుండా ఈ టీకాలు వేయంచలన్నారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రమ పశువైద్య సిబ్బంది చిరంజన్ దిలీప్ మోహన్ గొర్రెల కాపర్లు అంజయ్య తదితరులు పాల్గొన్నారు

# మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.



మెట్ పల్లి జూన్ 02 (వుదయం విలేఖరి) మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చినది తల్లి సోనియా గాంధీ అని తెలంగాణ ప్రజలు ఎన్నడూ మర్చిపోరన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి మాజీ జెడ్పిటిసి ఆకుల లింగారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరు మహేందర్ రెడ్డి పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్ చర్లపల్లి రాజేశ్వర్గౌడ్ పుదారి నర్సాగౌడ్ కొమ్ముల సంతోష్ రెడ్డి పన్నాల మాధవరెడ్డి ఎర్రోళ్ల హనుమాన్లు యామ రాజయ్య తొగిడి అంజయ్య ఆడెపు రమణ షకీల్ షేక్ మామ జాకీర్ మహేందర్ జాజాల రాజగోపాల్ చరణ్ సింగ్ ,పుల్ల రాజా గౌడ్ మొకీమ్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పోదాం పద ప్రభుత్వ బడికి




జన్నారం, జూన్ 2(వుదయం విలేకరి) పోదాం పద ప్రభుత్వ బడికి అంటున్నారు విద్యార్థుల తల్లిదండ్రులు. బడి బయట పిల్లల్ని బడిలో చేర్పించాలని ఉద్దేశంతో ప్రతి సంవత్సరం తెలంగాణ ప్రభుత్వం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. ఈ సంవత్సరం కూడా బడిబాటను ఈనెల 6 నుంచి అధికారికంగా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రారంభించనుంది. కాని అందుకు భిన్నంగా ప్రభుత్వ బడుల మీద నమ్మకంతో మండలంలోని అక్కపెల్లి గూడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సోమవారం రోజున ఏకంగా 32 మంది విద్యార్థులు పాఠశాలలో చేరారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జాజాల శ్రీనివాస్ మాట్లాడుతూ మాపై తల్లిదండ్రులు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి మీ పిల్లలకి నాణ్యమైన విద్యను అందించడానికి ఉపాధ్యాయులు నిరంతరం ప్రయత్నిస్తామన్నారు. మమ్మల్ని వెన్నంటి ప్రోత్సహిస్తున్న మండల విద్యాధికారి ఎన్. విజయ్ కుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అంకం కరుణ పనాస మౌనిక, తరాల సుదీప, జూల తేజ,శ్రీలత పాల్గొన్నారు.

# జిల్లా పర్యటనలో క్రమశిక్షణ తప్పిన ఎంపి. డాక్టర్ మల్లు రవి

**-ఎంపి మల్లు రవి పై అధిష్టానం కి ఫిర్యాదు చేస్తాం**
**-మార్కెట్ యార్డు చైర్మెన్ దొడ్డప్ప,**
**-వైస్ చైర్మన్ కుమార్**



అలంపూర్ జూన్ 2 (వు దయం ప్రతినిధి)తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లాలో పర్యటించిన నాగర్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి అలంపూర్ బి ఆర్ ఎస్ శాసనసభ్యులు విజేయుడు ను వెంట పెట్టుకొని కాంగ్రెస్ కార్యకర్తల మనోభావాలను దెబ్బతిసేలా వ్యవహరించారని సోమవారం అలంపూర్ చౌరస్తానందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ బింగిదోడ్డి దోడ్డేప్ప, వైస్ చైర్మన్ పచ్చర్ల కుమార్ లు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సీనియర్ నాయకులు గా గుర్తించి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు అప్పగిస్తే, నిన్ననే బాధ్యతలు స్వికరించి ఈరోజే క్రమశిక్షణ తప్పి జిల్లాలో బి ఆర్ ఎస్ నాయకులను ప్రోత్సహిస్తూ తిరగడం ఏంటని, అలాగే ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ ఓటమి కి బి ఆర్ ఎస్ నాయకులు చేసిన కుట్రలకు జిల్లా లో కాంగ్రెస్ ఓటమి తో కాంగ్రెస్ కార్యకర్తలు కుంగి పోయారు అని అన్నారు. మన నాయకుల ఓటమికి కారణమైన నాయకులతో ములాకత్ కావడం ఏంటని అలా కలవడం వల్ల కార్యకర్తల్లో పార్టీ పై విశ్వాసం దెబ్బతింటుంది అని అన్నారు. అంతేగాక ఎంపీ మల్లు రవి టిఆర్ఎస్ ఎమ్మెల్యే విజయుడు ని వెంటబెట్టుకొని గద్వాల ఇన్చార్జి అయిన సరిత తిరుపతయ్య ఇంటికి వెళ్లడం పార్టీ సిద్ధాంతానికి వ్యతిరేకం కావడంతో పాటు, సరితమ్మ బి ఆర్ఎస్ ఎమ్మెల్యే విజయుడు ని కూడా శాలువతో సత్కరించి సన్మానించడం పార్టీ సిద్ధాంతానికి వ్యతిరేక చర్యగా పరిగణిస్తూ సరితమ్మ చేసిన సత్కారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గద్వాల ఇన్చార్జిగా కొనసాగిన సరితమ్మ ప్రతిపక్ష ఎమ్మెల్యే అయినా విజయుడు ని వారి ఇంటికి ఎలా స్వాగతించి సత్కరిస్తారని ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ప్రశ్నించారు. కొంతమంది బి ఆర్ ఎస్ పార్టీలో ఉన్న నాయకులు కాంట్రాక్ట్ లు చేసి బిల్లులు రాకపోతే 10% కమిషన్ తీసుకోని కోట్ల రూపాయల బిల్లులు చేయించిన నాయకుడు మల్లు రవి అని తెలిపారు. దానికి సంబందించిన అన్ని ఆధారాలు ఉన్నాయి, దీనిపై కూడా అధిష్టానం కు పిర్యాదు చేస్తాం అని అన్నారు. ఎన్నికల సమయం లో అహర్నిశలు, కష్టపడి పార్టీ కి అభ్యర్థి కి పనిచేస్తే పక్క పార్టీ నాయకులను ప్రోత్సహిస్తాం, నెత్తినపెట్టుకొని ఊరేగుతాం, కార్యకర్తల అగ్రహానికి గురికాక తప్పదు అని హెచ్చరిక చేస్తున్నాం, తొందర్లోనే అధిష్టానం కి ఎంపి పై ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, వివిధ గ్రామ మాజీ సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# గ్రామంలో గుడిసె లేకుండా ఇందిరమ్మ ఇండ్లను నిర్మించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం.

-మొదటి విడతలో మండల వ్యాప్తంగా 347 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు.
-147 మంది లబ్ధిదారులకు పత్రాల పంపిణీ.
-మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, బ్లాక్ అధ్యక్షుడు.





ఖానాపురం జూన్ 2 (వుదయం ప్రతినిధి) గ్రామాల్లో తండాలో గుడిసె లేకుండా ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను నిర్మించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి మండల ప్రజలకు తెలిపారు. మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఇంటి వద్ద ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, బ్లాక్ అధ్యక్షుడు నాయకులతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు న్యాయం జరిగేది కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మాత్రమే ప్రజలకు న్యాయం జరుగుతుందని తెలుపుతూ, మండల వ్యాప్తంగా మొదటి విడతలో 347 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని 147 మంది లబ్ధిదారులకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంజూరు పత్రాలను (ప్రొసిడింగ్ కాపీలను) అందించడం జరిగిందని తెలుపుతూ, మిగిలిన వారికి వారంలోపే ప్రొసీడింగ్ కాపీలను ఆయా లబ్ధిదారులకు వారి ఇంటి వద్దనే అందిస్తామని తెలుపుతూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో లబ్ధిదారుల ఎంపిక మూడు విడుతలు ఎల్ వన్, ఎల్ టు, ఎల్ త్రీ మూడు క్యాటగిరిగా విభజించి ఆయా గ్రామాలలోని పంచాయతీ కార్యదర్శిలు ఇందిరమ్మ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో లబ్ధిదారులను ఎంపిక చేసి గ్రామంలో తండాలో గుడిసెలు లేకుండా 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇడ్లు నిర్మించుకునే విధంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కృషి చేస్తున్నారని తెలుపుతూ, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని ఎమ్మెల్యే దొంతి దేయమని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు కావస్తున్న సందర్భంగా అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చుకుంటూ వస్తుందని తెలిపారు. మనం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో ముందున్నామని తెలుపుతూ, ప్రజలకు సమాచారం తెలపడంలో విఫలమవుతున్నామని కార్యకర్తలకు తెలుపుతూ, గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో వెనుకడుగు వేసి ప్రచారంలో ముందడుగు వేసారని తెలుపుతూ ఇకనుంచి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలన్నీ ప్రజలకు కులం కుశంగా వివరించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు ఎలగందుల రాజు, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు చెడిపాక ఉపేందర్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మోడె%శీ% ఎల్లగౌడ్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్కే ముస్తఫా, మండల మాజీ అధ్యక్షుడు వేములపల్లి వెంకటప్రసాదరావు, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పొడుపుగంటి మధుసూదన్ రావు, మండల ఓబీసీ సెల్ అధ్యక్షుడు వల్లే శ్రీను, యూత్ నాయకుడు శాఖమూరి ముకేశ్ చౌదరి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గట్టి సారంగపాణి, మాజీ ఎంపీటీసీలు మూడు పూల్ సింగ్, బల్గూరి విజాకర్ రావు, గ్రామ పార్టీ అధ్యక్షులు ఎడ్ల బిక్షంరెడ్డి, బొమ్మగాని నవీన్ గౌడ్, ఎస్కే లాల్ సాబ్, పిండి కుమార్, జాటోత్ నరసింహనాయక్, కావటి రమేష్, ఎస్.కె కమాలుద్దీన్, గుండ్ల యాకన్న, నునవతు మోహన్, సొసైటీ ఇన్చార్జి జి నెంబర్ జాడి అచ్చితం, మాజీ ఉప సర్పంచ్ గిరగాని నరసయ్య, నాయకులు దేవినేని వేణుగోపాల్ రావు, గట్ల సుదర్శన్, సింగ్ రాజయ్య, తలసిల సతీష్, సూడి బాల్ రెడ్డి, కందుల నిరంజన్, ఇరుకు ప్రభాకర్ రావు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తాళ్లపల్లి స్రవంతిరవి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు





కాసిపేట జూన్ 2 (వుదయం విలేకరి) సోమవారం కాసిపేట మండలంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి అజ్మీరా పురుషోత్తం నాయక్ ఎంపీడీవో సత్యనారాయణ సింగ్ కొబ్బరికాయ కొట్టి జాతీయ జెండాను ఆవిష్కరించారు తహశీల్దార్ కార్యాలయం నందు, తహశీల్దార్ బొజ్జన్న జెండా ఎగురవేసి పోలీసుల గౌరవ వందనం అందుకున్నారు వివిధ ప్రభుత్వ కార్యాలయాలతో ఆయా కార్యాలయాల అధికారులు ప్రెస్ క్లబ్ లో క్లబ్ అధ్యక్షుడు చెట్టి శ్రీధర్ పటేల్ జెండా ఎగురవేసి తెలంగాణ విశిష్టతను వివరించారు. గ్రామ పంచాయతీ కార్యాలయలలో పంచాయతీ సెక్రటరీలు ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు దేవాపూర్ లో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు రమణారెడ్డి బిజెపి కార్యాలయం వద్ద బిజెపి మండల అధ్యక్షుడు సూరం సంపత్ కుమార్ కాసిపేట గని వద్ద ఆయా సంఘాల నాయకులు అధికారులు జెండా ఎగరవేశారు ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ శేఖ్ సప్దర్ అలీ డిటి అంజయ్య వ్యవసాయ అధికారి చల్ల ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రత్నం ప్రదీప్ మాజీ జడ్పిటిసి పల్లె చంద్రయ్య సహకార సంఘం చైర్మన్ నీల మాజీ ఎంపిటిసి రాం చందర్ కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ నాయకులు రెవెన్యూ కార్యాలయం సిబ్బంది ప్రజా పరిషత్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు

# సోనియా గాంధీ ఫ్లెక్సీకి పాలాభిషేకం.

మార్కెట్ వైస్ చైర్మన్, బ్లాక్ అధ్యక్షుడు.



ఖానాపురం జూన్ 2 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన తల్లి సోనియా గాంధీ ఫ్లెక్సీకి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పాలాభిషేకం చేసినట్లు నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని ఎన్ హెచ్ 365 జాతీయ రహదారి క్రింది బస్టాండ్ ఆవరణలోని తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన తల్లి సోనియా గాంధీ ఫ్లెక్సీకి కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ నాయకుడు ఎలగందుల రాజు, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు చెడిపాక ఉపేందర్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మోడె%శీ% ఎల్లగౌడ్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్కే ముస్తఫా, మండల మాజీ అధ్యక్షుడు వేములపల్లి వెంకటప్రసాదరావు, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పొడుపు గంటి మధుసూదన్ రావు, మండల ఓబీసీ సెల్ అధ్యక్షుడు వల్లే శ్రీను, యూత్ నాయకుడు శాఖమూరి ముకేశ్ చౌదరి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గట్టి సారంగపాణి, మాజీ ఎంపీటీసీలు మూడు పూల్ సింగ్, బల్గూరి విజాకర్ రావు, గ్రామ పార్టీ అధ్యక్షులు ఎడ్ల బిక్షంరెడ్డి, బొమ్మగాని నవీన్ గౌడ్, ఎస్కే లాల్ సాబ్, పిండి కుమార్, జాటోత్ నరసింహనాయక్, కావటి రమేష్, ఎస్.కె కమాలుద్దీన్, నునవతు మోహన్, సొసైటీ ఇన్చార్జి జి నెంబర్ జాడి అచ్చితం, మాజీ ఉప సర్పంచ్ గిరగాని నరసయ్య, నాయకులు దేవినేని వేణుగోపాల్ రావు, గట్ల సుదర్శన్, సింగ్ రాజయ్య, తలసిల సతీష్, సూడి బాల్ రెడ్డి, కందుల నిరంజన్, ప్రభాకర్ రావు,

# అమరవీరుల యాదిలో శ్రేణులు

- రాష్ట్రం తెచ్చింది.. ఇచ్చింది కాంగ్రెస్
- మాజీ ప్రజా ప్రతినిధి నాదెక్కడుంటివి?
- తెలంగాణ ఉద్యమ వ్యతిరేకివి కావా?
- కాంగ్రెస్ శ్రేణులు



మహబూబాబాద్ జిల్లా దోర్నకల్/( వుదయం ప్రతినిధి) దోర్నకల్: తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో అమరుల త్యాగాలు మరువలేనివని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల శ్రీనివాస్ యాదవ్ అన్నారు. పట్టణ మండల కాంగ్రెస్ శ్రేణులతో కలిసి అమరవీరుల స్థూపం వద్ద ఘన నివాళులర్పించి మాట్లాడారు.నాడు కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రత్యేక చొరువతోనే నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షలు నెరవేరాయని అన్నారు. రాష్ట్ర సాధనలో ఎందరో బిడ్డలు అమరులయ్యారని ఆవేదన చెందారు.రాష్ట్రం తెచ్చింది ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. సోనియాగాంధీ,రాహుల్ గాంధీకి రుణపడి ఉన్నామని అన్నారు.ప్రత్యేక రాష్ట్రం ఇస్తే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి నష్టం వాటిల్లుతుందని తెలిసిన ప్రజల ఆకాంక్షను నెరవేర్చారని గుర్తు చేశారు.బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ సెంటిమెంటును రగిలించి గతంలో గద్దెనెక్కిందని ధ్వజమెత్తారు.మోసాలని గ్రహించిన ప్రజలు గత ఎన్నికల్లో తిరస్కరించారని అన్నారు. ఊకదంపుడు ఉపన్యాసాలు మాని ప్రజలకు నిజాలు చెప్పాలని హితో పలికారు.అనంతరం గాంధీ బొమ్మ కూడలిలో జెండా ఆవిష్కరించి మిఠాయిలు పంచుకున్నారు.అలాగే ముందుగా ఉద్యమకారులు అమరవీరుల స్తూపం వద్ద అమరుల యాదిలో ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తమ సహచర ఉద్యమకారుల త్యాగాల ఫలితం ప్రత్యేక రాష్ట్రం సిద్ధించిందని అన్నారు.తరువాత బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ అమరులకు నివాళులర్పించి మాట్లాడారు.రాబోయే రోజుల్లో తమ పార్టీ అధికారంలోకి వస్తుందని క్యాబినెట్ మినిస్టర్ అవుతానని అన్నారు.కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కాలా సుమేర్ జైన్, పట్టణ ఉపాధ్యక్షుడు హరికృష్ణ, శీలం శ్రీనివాస్, మాజీ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కోటిలింగం, మైనార్టీ నాయకులు ఖాదర్ బాబా, సొసైటీ వైస్ చైర్మన్ శెట్టి వెంకన్న, తాళ్లూరి హనుమ, మాజీ ఎంపీటీసీ భద్ర నాయక్, రెడ్డెబోయిన శంకర్. మాజీ ఎంపీపీ మేకపోతుల శ్రీనివాస్ , పగిలిపాల వెంకన్న, మాదా శ్రీనివాస్, పచ్చిపాల గోపి, మున్న, రహీం, సర్వయ, మహేష్, కాంగ్రెస్ యువజన నాయకులు దాసరి నాని, కొత్త యాకయ్య, అనిల్, దేశ బోయిన శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు.

-జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్







జగిత్యాల జూన్ 02 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రభుత్వం తరపున నిర్వహించిన ఆవిర్భావ వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ధర్మపురి నియోజకవర్గ శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో కలిసి పాల్గొన్నారు ఈ సందర్భంగా మొదట అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించి పోలీస్ గార్డ్స్ ద్వారా గౌరవ వందనం స్వీకరించారు అనంతరం అధికారిక హోదాలో జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రభుత్వం తరపున సందేశాన్ని చదివి వినిపించారు ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని రాష్ట్ర ఏర్పాటులో అసువులు బాసిన అమరవీరులకు నివాళులర్పిస్తున్నామనీ వారి త్యాగాలు మరువలేనివని అమర వీరుల త్యాగాల పునాదుల మీద ఏర్పడిన రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని రాష్ట్రంలో ఉన్న ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాల ఫలాలు అందించే విధంగా ప్రభుత్వం పని చేస్తుందని భూ వివాదాలు లేని తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలనే లక్ష్యంగా భూ భారతి చట్టాన్ని తీసుకోవడం జరిగిందని దాని అమలులో బాగంగా బుగ్గారం మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి 865 దరఖాస్తులు తీసుకొని అందులో 199 అర్జీలను శాశ్వతంగా పరిష్కారం చేయడం జరిగిందని యువతకు ఉపాధి కల్పించాలన్న ఉద్దేశ్యంతో రాజీవ్ యువ వికాసం పేరుతో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఈబీసీ ఈడబ్ల్యూఎస్ యువతి యువకులకు సబ్సిడీ రుణాలు అందిస్తున్నామని మొదటి విడతలో 50వేలు లక్ష రూపాయల రుణాలు అందించే విధంగా చర్యలు తీసుకుంటామని దేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా ఉండే విధంగా వ్యవసాయ రంగంలో కొత్త ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందని అందులో భాగంగా జిల్లాకు చెందిన సుమారు 80వేల 515 మంది రైతులకు 721 కోట్ల 74 లక్షల రూపాయలు రుణ మాఫీ చేయడం జరిగిందని.ఎకరాకు 12 వేల రూపాయల చొప్పున ప్రతి సంవత్సరం రైతు భరోసా అందిస్తున్నామని ఇందిరమ్మ ఆత్మీయ బరోసా కింద భూమి లేని వారికి 12 రూపాయలను అందించడం జరుగుతుందని అందులో భాగంగా జిల్లాకు సంబంధించి 684 వ్యవసాయ కూలీల కుటుంబాలకు గాను మొదటి విడతలో 6 వేల రూపాయల చొప్పున 41 లక్షల 4వేల రూపాయలను అందించడం జరిగిందని ప్రతి నియోజకవర్గనికి 3500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడం జరిగిందని అందులో భాగంగా జిల్లాకు సంబంధించి 61 వేల 365 మంది దరఖాస్తులు చేసుకోగా అందులో 57 వేల 541 మంది అర్హత కలిగి ఉన్నారని వారి ఇంటి నిర్మాణం పూర్తి చేయడానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటామని మహా లక్ష్మీ పథకం ద్వారా ఇప్పటి వరకు సుమారు 3 కోట్ల 11 లక్షల 64 వేల మంది మహిళలు లబ్ది పొందటం జరిగిందని రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా వైద్యంతో పాటు మందులు కూడా ఉచితంగా పంపిణీ చేస్తున్నామని గృహ జ్యోతి ద్వారా జిల్లాలో 2024-25 సంవత్సరంలో 2 లక్షల సర్వీసులకు గాను101.27 కోట్ల రూపాయలను సబ్సిడీ ద్వారా ప్రభుత్వం చెల్లించిందని జిల్లా వ్యాప్తంగా 428 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా సుమారు 4 లక్షల 26వేల 202 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని జిల్లాకు చెందిన 11వేల 641మందికి నూతన రేషన్ కార్డులను మంజూరు చేయడం జరిగిందని గురుకుల కస్తూర్బా మైనార్టీ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనతో పాటుగా సన్న బియ్యంతో భోజనం పెట్టడం జరుగుతుందని 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇవ్వాలన్న ప్రభుత్వం నిర్ణయం మేరకు జిల్లాకు చెందిన 2లక్షల 89వేల725 గ్యాస్ కనెక్షన్లకు సిలిండర్ సరఫరా చేయడం జరుగుతుందనీ స్త్రీ శిశు దివ్యాంగులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ నుండి అంగన్వాడీ కేంద్రాల ద్వారా బాలింతలకు గుడ్లు పాలు ఇవ్వడం సంవత్సరం లోపు పిల్లలు పోషకాహారం అందిస్తున్నామని జిల్లాలో మున్సిపల్ వార్డు స్థాయి బాలల పరిరక్షణ కమిటీలు ఏర్పాటు చేసి 198 మంది పిల్లలకు 4 వేల రూపాయలు అందించడం జరుగుతుందని మాదక ద్రవ్యాల నివారణ పైన అబ్కారీ శాఖ అధికారులు పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందని జిల్లాలో 517 అమ్మ ఆదర్శ పాఠశాలలను ఎంపిక చేసి అక్కడ విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పనతో పాటు మధ్యాహ్న భోజనం అందించడం జరుగుతుందని జూన్ మొదటి వారంలో పాఠ్య పుస్తకాలు కూడా పంపిణీ చేయడం జరుగుతుందని విదేశాల్లో చదవాలనుకునే విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించడంతో పాటు వివిధ పోటీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు శిక్షణతో పాటు అవసరమైన పుస్తకాలు అందిస్తున్నామని జిల్లాలో 548ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కలు నాటడం 401 కోట్ల రూపాయల పెట్టుబడితో 961 పరిశ్రమలను నెలకొల్పడం జరిగిందని దీని ద్వారా 1511 మందికి ఉపాధి కల్పించడం జరుగుతుందని ఇటీవల వెల్లడించిన 10 వ తరగతి పరీక్ష ఫలితాల్లో 98.20శాతం ఉత్తీర్ణులై రాష్ట్రంలో జిల్లాను 4వ స్థానాన్ని సాధించడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో పాటు జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అదనపు కలెక్టర్ బిఎస్ లత జిల్లా సుపరిండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ జిల్లాలోని వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఆకుపచ్చని భారత వానిని నిర్మిద్దాం



హైదరాబాద్ జూన్ 2 ( వుదయం ప్రతినిధి ): తెలంగాణ రాష్ట్ర 11 వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని రిచ్ మాక్స్ గోల్డ్ లోన్ కంపెనీ ఎండి అడ్వకేట్ జార్జ్ జాన్ వాలెత్ గ్రీన్ ఆలోచన మేరకు రాష్ట్ర వ్యాప్తంగా తమ సంస్థలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి కనీసం ఆరు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు భవిష్యత్తు తరాల మనుగడ కోసం జీవజాతి సంరక్షణ కోసం తమ సమస్య గత మూడు సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రధానంగా నాలుగు లక్షలతో రిచ్ మ్యాక్స్ గోల్డ్ లోన్ కంపెనీ సమాజంలోని అసమానతలు మీద పనిచేస్తుందన్నారు అందులో మొదటిది తమ సమస్త ఉద్యోగులు కస్టమర్ దేవుళ్ళను పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం చేస్తూ ప్రతి సంవత్సరం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహిస్తు ముఖ్యంగా యువతను చెడు మార్గాల నుంచి సన్మార్గంలో నడిపిస్తూ దేశ అభివృద్ధిలో యువతే కీలకమైన పాత్ర పోషిస్తుంది కాబట్టి తమ సంస్థలో ఉన్న ప్రతి ఉద్యోగి కూడా డ్రగ్స్ కు దూరంగా ఉండాలని సే నోటు డ్రగ్స్ క్యాంపియన్ పెద్ద మొత్తంలో నిర్వహిస్తున్నది పాఠశాల విద్యార్థులు మొదలుకొని కళాశాల విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తు విద్యార్థిని విద్యార్థులను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దడానికి విద్యా జ్యోతి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది విద్యార్థిని విద్యార్థులను క్రీడారంగంలో ప్రోత్సహిస్తూ క్రీడ రంగం కొరకు క్రీడా వేదిక ఏర్పాటు చేయడం జరిగింది మహిళలకు ఆత్మగౌరవంతో బతికే విధంగా ఉద్యోగ కల్పనలు చేస్తుంది ఎండి కేవలం తను తన కుటుంబం కొరకు ఆలోచించకుండా సమాజమే తన కుటుంబం గా భావిస్తూ ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం జరిగినప్పుడే అభివృద్ధి చెందిన దేశం సాధ్యమవుతుందని నమ్మి చేసి చూపిస్తున్నారు అందులో భాగంగా ప్రతి వ్యక్తిని బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు. సంస్థలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి ఆరు మొక్కలు నాటి దేశవ్యాప్తంగా 25 ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జూన్ 5వ తారీఖున పురస్కరించుకొని ఇప్పటికే కేరళ, తమిళనాడు, ఒరిస్సా, తెలంగాణ రాష్ట్రాలలో తమ సంస్థలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి 1200 మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు సికింద్రాబాద్ లోని ప్రధాన కార్యాలయం ఎదుట పార్కులో ఉద్యోగులు మంగళవారం మొక్కలు నాటారు. అసిస్టెంట్ జనరల్ మేనేజర్ జోసఫ్, విజిలెన్స్ ఆఫీసర్ ఆరిఫ్, సీనియర్ ఆర్ఎం ఉపేందర్, పీఆర్వో సిహెచ్ భద్ర సీనియర్ క్లస్టర్ మేనేజర్ తిరుపతి ఏరియా మేనేజర్ మహేందర్ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన బ్రాంచి మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

# మధిర మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మెరిట్ విద్యార్థులకు ఘన సన్మానం

మధిర జూన్, 2 (వుదయం ప్రతినిధి) మధిర వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో మధిర మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కుల, మతాలకతీతంగా 10వ తరగతి 550 మార్కులు కంటే ఎక్కువ, ఇంటర్మీడియట్ 950 మార్కుల కంటే ఎక్కువ మార్కులు సాధించిన 70 మంది విద్యార్థినీ, విద్యార్థులను ఘనంగా సత్కరించడం జరిగింది. మధిర మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చారుగుండ్ల నరసింహామూర్తి మండల కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పసుమర్తి చంద్రరావు, తక్షణ మాజీ అధ్యక్షులు వనమా వేణుగోపాలరావు,గౌరవ అతిథులుగా జిల్లా మహాసభ విద్యా కమిటీ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు పెనుగొండ ఉపేందర్ రావు, ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాళ్ళ సత్యంబాబు, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రచార కార్యదర్శి కొప్పారపు బలరాం, పసుమర్తి రాంబాబు తదితర ఆర్యవైశ్య ప్రముఖులు హాజరై విద్యార్థులను ఆశీర్వదించడం జరిగింది.పసుమర్తి చంద్రరావు మాట్లాడుతూ డాక్టర్లు, ఇంజనీర్లు, ఐఏఎస్, ఐపీఎస్ లాంటి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అభినందించారు

# పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



జన్నారం,జూన్ 2(వుదయం విలేకరి) జన్నారం పట్టణంలోని జడ్పి బాలికల పాఠశాలలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు 18 సంవత్సరాల తర్వాత కలిసి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఆ పాఠశాలలో 2007- 2008 చదివిన విద్యార్థినీలు ఆదివారం జన్నారంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా నాడు తమ పాఠాలు బోధించిన మహిళ ఉపాధ్యాయులను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు విజయలక్ష్మి, అంజలి,జయ, లక్ష్మి, సుధారాణి, సునీత,కవిత,గంగమ్మ,లత, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అమర వీరుల స్ఫూర్తితో రాష్ట్రాభివృద్ధి.

**రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి..**



కోదాడ సూర్యాపేట జూన్ 2(వుదయం) తెలంగాణా రాష్ట్రాన్ని రోల్ మోడల్ గా తీర్చిదిద్దడమే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో రాష్ట్రాన్ని అభివృద్ధి దిశలో పయనింప చేసేందుకు బృహత్తర ప్రణాళికలు రూపొందించుకున్నామని ఆయన వెల్లడించారు.తెలంగాణా రాష్ట్ర 12 వ ఆవిర్భావ వేడుకలను ఆయన సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలో సోమవారం ఉదయం జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రివర్గం రూపొందించిన తెలంగాణా రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్ విశిష్టతను వివరించారు.సంక్షేమం, సామజిక న్యాయం,గ్రీన్ ఎనర్జీ,ఇన్నోవేషన్, ఇండస్ట్రీ,టూరిజం ల అభివృద్ధికీ ప్రభుత్వం పారదర్శకంగా పనిచేస్తుందన్నారు.తెలంగాణా రాష్ట్రాన్ని జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో అగ్రగామిగా నిలబెట్టడమే విజన్ డాక్యుమెంట్ ముఖ్య ఉద్దేశ్యమన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గడిచిన 18 నెలలుగా 25 లక్షల 35 వేల 964 మందికి 20,617 కోట్ల రుణమాఫీ అమలు పరచామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మీదట సాగు అయిన వానా కాలం,యాసంగి పంటల దిగుబడి యావత్ భారతదేశంలోనే రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టిందన్నారు. పండిన పంటను ప్రభుత్వం మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయడమే కాకుండా,కొనుగోలు చేసిన దాన్యానికి 24 గంటల వ్యవధిలోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేసినట్లు ఆయన వివరించారు. వ్యవసాయ చరిత్రలోనే ముందెన్నడూ లేని రీతిలో సన్నాల ప్రోత్సాహానికీ గాను ఒక్కో క్వింటా ఒక్కింటికీ 500 రూపాయలు బోనస్ చెల్లించామన్నారు.ఈ జూన్ నుండి జూన్,జూలై,ఆగస్టు మాసాలకు సంబంధించిన రేషన్ ను ఒకేసారి అందించాలన్న కోణంలో 18,766 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం పంపిణీని ప్రారంభించామన్నారు.నీటిపారుదల రంగం నుండి విద్యావ్యవస్థ వరకు ప్రక్షాళన చేసి 2047 నాటికి తెలంగాణా రాష్ట్రాన్ని యావత్ భారతదేశంలొనే రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# మండల వ్యాప్తంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

**ఆయా కార్యాలయంలో జాతీయ జెండాల ఆవిష్కరణ.**







ఖానాపురం జూన్ 2 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ%శీ% సందర్భంగా మండల కేంద్రంతోపాటు మండలంలోని 20 గ్రామపంచాయతీ పరిధిలోని జాతీయ జెండాలను ఆయా కార్యాలయల ఆవరణలో ఘనంగా ఎగరవేశారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ఆవరణలో పర్సన్ ఇన్చార్జి చైర్మన్ గూగులోతు రామస్వామినాయక్, తాహసిల్దార్ కార్యాలయంలోని డిప్యూటీ తాహసిల్దార్ రాజారేణుక, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇన్చార్జి ఎంపిడిఓ సునీల్ కుమార్ రాజ్, స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్ఐ సిహెచ్ రఘుపతి, మండల సమైక్య కార్యాలయంలో ఏపీఎం సుధాకర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని డాక్టర్ జ్యోతి, పశువైద్యశాలలోని వెటర్ ని డాక్టర్ శ్రీలక్ష్మి, రైతు వేదిక కార్యాలయంలోని ఏవో భోగ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎన్ హెచ్ 365 జాతీయ రహదారిపై నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు, బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ రహదారి ఎన్ హెచ్ 365 రహదారిపై మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనరసయ్య, 20 గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆయా గ్రామ కార్యదర్శులు జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయా కార్యాలయాల సిబ్బంది నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# షికోకాయ్ షిటోరియు తెలంగాణ చీప్ పాపయ్య మాడ సంపత్ చేతుల మీదుగా

**కరాటే బ్లాక్ బెల్స్ ప్రధానం.**



పరకాల జూన్ 2 (వుదయం ప్రతినిధి): క్రియేటివ్ కరాటే డో ఆధ్వర్యంలో సోమవారం బెల్టుల ప్రధానం జరిగింది షికోకాయ్ షిటోరియు తెలంగాణ చీఫ్ చీఫ్ పి పాపయ్య ఎగ్జామినర్ గా వ్యవహరించారు బండి సాయి చరణ్. కె సాయి తేజ. మేకల ప్రత్యూష్ రాజ్. లక్కం దీపక్ లకు బ్లాక్ బెల్స్ పదానం చేశారు పిట్ట అన్వికసేన.జి శ్రేష్ట బి.తేజ ఎల్ మనితేజ్ బ్లూ బెల్స్ సాధించారు. ఎల్ లక్ష్మి తేజ సిహెచ్ విజయ్ రిషితానందన్ హర్షవర్ధన్ వర్షిత్ కుమార్ అభినవ్ చంద్ర భరత్ చంద్ర ప్రణయ్ కుమార్ అక్షయ్ శ్రీరామ్ శివాన్స్ నాగ వినయ్ అస్మిక సవాంజన జగత్ ప్రణవ్ లు ఆరెంజ్ బెల్ట్స్ సాధించారు శ్రీహిత్ శ్రీ వరుణ్ శ్రీ ప్రియాంస్ సంహిత హర్షవర్ధన్ అనిరుద్ శివాని అశ్విక్ పృధ్వి ఆహార శ్రీ నిఖిత శ్రీహాన్ లకు ఎల్లో బెల్స్ ప్రధానం చేసినట్లు క్రియేటివ్ క్యారటే డో వ్యవస్థాపకులు మాడ సంపత్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎగ్జామినర్స్ గా బొట్ల స్వామి పోరిక రాజు నాయక్ లు వ్యవహరించారు.

# కవి ,రచయిత పరమేశ్వర్ కు సన్మానం



పెద్దవంగర జూన్ 2 (వుదయం ప్రతినిధి): సాహిత్య లోకంలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్న కవి, రచయిత బిర్రు పరమేశ్వర్ అరుదైన గౌరవాన్ని అందుకున్నారు. హైదరాబాద్‌లోని ప్రతిష్టాత్మక త్యాగరాయ గానసభలో మోగా హెల్పింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన 'గురు శిరోమణి, నాట్య మయూరి, కళారత్న సేవా ప్రతిభ అవార్డుల' కార్యక్రమంలో ఆయన ను సన్మానించారు. ఈ సన్మానం, ఆయన సాహిత్య కృషికి, ముఖ్యంగా 'లక్ష్యాన్ని వదలకు' అనే కవితకు దక్కిన ప్రత్యేక గుర్తింపు. ఈ వేడుకలో మోగా హెల్పింగ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు శిరీషారెడ్డి, ప్రముఖ సినీ నటుడు పృధ్వీరాజ్ కలిసి బిర్రు పరమేశ్వర్‌ను శాలువాలతో సత్కరించి, ప్రశంసా పత్రం, జ్ఞాపికను అందజేశారు. వడ్డెకొత్తపల్లి గ్రామంలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వర్తిస్తున్న పరమేశ్వర్, ఈ కార్యక్రమంలో తాను రచించిన 'లక్ష్యాన్ని వదలకు' అనే కవితను గానం చేశారు. ఈ కవిత, ఆశావాదం, పట్టుదల, లక్ష్య సాధన వంటి గొప్ప విలువలను ప్రతిబింబిస్తూ అక్కడున్న వారిని ఎంతగానో ఆకట్టుకుంది. ఆయన కవితా గానాన్ని ఎంతగానో అభినందిస్తూ, ఈ పురస్కారాన్ని అందజేశారు. బిర్రు పరమేశ్వర్ అందుకున్న ఈ సన్మానం పట్ల ఆయన సహచర ఉద్యోగులు, మండల వాసులు హర్షం వ్యక్తం చేశారు. ఇది ఆయన సాహిత్య కృషికి, సమాజానికి ఆయన అందిస్తున్న సానుకూల సందేశానికి దక్కిన గొప్ప గుర్తింపు అని వారంతా కొనియాడారు. 'లక్ష్యాన్ని వదలకు' అనే కవిత కేవలం ఒక రచనా రూపం కాదని, అది జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొని, తమ లక్ష్యాలను చేరుకోవడానికి నిరంతరం కృషి చేయాల్సిన ఆవశ్యకతను తెలియజేసే ఒక సందేశమని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ పురస్కారం బిర్రు పరమేశ్వర్‌కు మరింత స్ఫూర్తినిచ్చి, భవిష్యత్తులో మరిన్ని గొప్ప రచనలు చేయడానికి దోహదపడుతుందని పలువురు

# అన్నదానం మహాదానం :

**అన్నదాన ట్రస్ట్ కమిటీ చైర్మన్ మాసాడి శ్రీదేవి, శ్రీరాములు**



బెల్లంపల్లి, జూన్02 (వుదయం ప్రతినిధి) బెల్లంపల్లి మండలం కన్నాల శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బుగ్గ ఆలయ అన్నదాన ట్రస్ట్ కమిటీ చైర్మన్ మాసాడి శ్రీదేవి, శ్రీరాములు సహకారంతో భక్తులకు భోజనం అందించారు. వారి మనవడు కృష్ణ వర్ధన్ పుట్టినరోజు సందర్భంగా పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ట్రస్టు చైర్మన్ శ్రీదేవి మాట్లాడుతూ.. అన్ని దానాల కన్నా అన్న దానం మహా గొప్పదని అందుకే గత కొన్నేళ్లుగా దాతల సహకారంతో ప్రతి సోమవారం ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదానం చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ములకూరి బాలకృష్ణ, మిట్ట చంద్రయ్య, గోపి, వినయ్, లక్ష్మన్, కమిటీ సభ్యులు, దాత కుటుంబ సభ్యులు భక్తులు పాల్గొన్నారు

# ట్రాఫిక్ నియంత్రనకు కరువైన గద్వాల



గద్వాల జూన్ 2 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రములోని తుల్జారాం దేవాలయ సమీపంలో సోమవారం (సంత ) కావడంతో ట్రాఫిక్ జామై అరగంట అయినా ట్రాఫిక్ నియంత్రన చేసే ఒక్క అధికారి కూడా లేక వాహనదారులు ప్రజలు చాలా ఇబ్బందికి గురయ్యారు. అక్కడ ఉన్న హెూల్ సేల్ దుకాణాల వద్ద ఇష్టానుసారంగా కార్లు, ఆటోలు, బోలెరో వాహనాలను నిలపడంతో ఈ పరిస్థితి నెలకొందని వాహనదారులు వాపోయారు. ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్, త్రి రైడింగ్, అంటూ అమాయకుల ఎప్పుడెప్పుడు దొరుకుతారా అని ఎదురు చూసే వారు ఇటువంటి ట్రాఫిక్ నియంత్రణ పై ఎలా దృష్టి సాదిస్తారణి వాహన దారులు గుసగుసలాడుకుంటున్నారు. ఇప్పుడైనా సంబంధిత అధికారులు స్పందించి ట్రాఫిక్ నియంత్రణ పై దృష్టిసాదిస్తే బాగుంటుందని వాహనదారులు ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు

**మండల కాంగ్రేస్ అధ్యక్షుడు జయన్న**



అలంపూర్ జూన్ (వుదయం ప్రతినిధి) అయిజ మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు ఉత్తనూర్ జయన్న ఆధ్వర్యం లో అయిజ పట్టణ కాంగ్రెస్ పార్టీ చౌరస్తానందు గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ చేసి తెలంగాణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు. సీనియర్ నాయకులు ఆర్ శ్రీధర్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మదిలేటి, అలంపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ నెంబర్ సులోచనమ్మ, దేవేందర్, ఠాగూర్ కృష్ణ, రవీందర్,మాజీ కౌన్సిలర్ భాష, మండల ఉపాధ్యక్షులు సంకాపురం వెంకటేష్,తూముకుంట వెంకటేష్,మహేష్, యేసు రాజు, రమేష్,పట్టణ కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి వార్లను దర్శించుకున్న

**ఎంపి.డాక్టర్ మల్లు రవి**



అలంపూర్ జూన్ 2 (వుదయం ప్రతినిధి) శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి వార్లను నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యుల డాక్టర్ మల్లు రవి దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వారిని పూర్ణకుభం తో స్వాగతం పలికి స్వామి వారిని అమ్మ వారిని దర్శిన చెయించి తీర్థ ప్రాసదాలు అందజేశారని ఆలయాల కార్యనిర్వహణ అధికారి ఆర్. పురేందర్ కుమార్ తేలియజేశారు

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

**జాతీయ జెండా ఆవిష్కరించిన కలెక్టర్ బి సత్యప్రసాద్**



జగిత్యాల జూన్ 02 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ కలెక్టర్ క్యాంపు కార్యాలయంతో పాటు జిల్లా పరిషత్ కార్యాలయం జాతీయ జెండా ఆవిష్కరించారు జిల్లా పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారి హెూదాలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో జెడ్పిసిఓ గౌతమ్ రెడ్డి డిప్యూటీ జెడ్పిసిఓ నరేష్ జిల్లా పరిషత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ జాతిపితగా రాష్ట్ర ప్రభుత్వం కొండ లక్ష్మణ్ బాబుజి ప్రకటించాలి..

**-జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు రుద్ర శ్రీనివాస్**
**-పద్మశాలి కులోనతి సంక్షేమ సంఘం అధ్యక్షులు గుంటుక ప్రసాద్**
**-కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ కమిటీ అధ్యక్షులు ముల్క ప్రసాద్**



కోరుట్ల జూన్ 02 (వుదయం ప్రతినిధి) రాష్ట్ర వ్యాప్తంగా కొండా లక్ష్మణ్ బాపూజీ పెడరేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమంలో భాగంగా సోమవారం కోరుట్ల పద్మశాలి కులోనతి సంక్షేమ సంఘంలో నిర్వహించడం జరిగింది నిజాం నిరంకుశ పత్రిక పోరాట యోధుడు జాతీయ ఉద్యమ నాయకుడు తెలంగాణ తొలి మలిదశ ఉద్యమ నాయకులు బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కొరకు నిరంతరం శ్రమించిన నాయకులు స్వర్గీయ కొండా లక్ష్మణ్ బాపూజీ ని తెలంగాణ జాతిపితగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘం అధ్యక్షులు గుంటుక ప్రసాద్ కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ కమిటీ అధ్యక్షులు ముల్క ప్రసాద్,%శ్రీ% తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి జిల్లా ధనుంజయ్ రాష్ట్ర నాయకులు గడ్డం మధు తాజా మాజీ కౌన్సిలర్లు ఎంబేరి నాగభూషణం ఆడెపు మధు జిందం లక్ష్మీనారాయణ పెండెం గణేష్ పద్మశాలి సంఘ ఉపాధ్యక్షులు కటుకం వినయ్ ప్రధాన కార్యదర్శి బండ్ల రవికుమార్ కోశాధికారి అందే రాజ్ కుమార్ పద్మశాలి యువత అధ్యక్షులు జక్కుల ప్రవీణ్ బండి సురేష్ పద్మశాలి సంఘం డైరెక్టర్ ఎక్కల్ దేవి రాంచంద్రం చెన్న శ్రీనివాస్ వృద్ధుల సంఘం అధ్యక్షులు ఎక్కల్ దేవి గంగాధర్ సీనియర్ నాయకులు రుద్ర సుధాకర్ ఆడెపు నరేష్ యువత మాజీ అధ్యక్షులు ఎక్కల్ దేవి నవీన్ కస్తూరి జ్ఞానేశ్వర్ ఎంబేరి సత్యం వేంకటేశ్వర దేవస్థానం డైరెక్టర్ కటుకం దివాకర్ గడ్డం రాజేంద్రప్రసాద్ మాసం శంకర్ కట్కం ప్రభు ఎక్కల్ దేవి శ్రీధర్ తడుక రాజు గుంటుక ప్రశాంత్ చింతకింది గోపాల్ బాసం రాజు పద్మశాలి సంఘ నాయకులు యువజన సంఘ నాయకులు పాల్గొన్నారు

# భూ భారతి చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి.

**-తహసిల్దార్ కార్యాలయంలో అవగాహన.**
**-3నుంచి13 వరకు భూ భారతి చట్టంపై గ్రామాలలో రైతులకు అవగాహన సదస్సులు.**
**-డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి శ్రీనివాస్.**



ఖానాపురం జూన్ 2 (వుదయం ప్రతినిది)గ్రామాలలోని తండలలోని రైతుల భూముల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంలోని రైతుల సమస్యలను పరిష్కరించుకునే అవకాశం ఉందని డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి శ్రీనివాస్ మండల రైతులకు ప్రజలకు తెలిపారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ రాజా రేణుక అధ్యక్షతన భూ భారతి చట్టంపై అధికారులకు అవగాహన కల్పించారు. నేటి నుంచి మండలంలోని 20 గ్రామ పంచాయతీల పరిధిలోని ఆయా గ్రామాల తేదీ వారిగా భూ భారతి చట్టంపై రైతులకు రెవెన్యూ అధికారుల సమక్షంలో అవగాహన కల్పించి సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను అవగాహన సదస్సులు అధికారులు రైతుల నుంచి స్వీకరిస్తారని తెలిపారు. ఈ నెల 3న రంగాపురం, మాటువీరారం. 4న రాగంపేట, కోత్తూరు. 5న ఐనపల్లి, 6న దబ్బీర్ పేట, మంగళావారిపేట.9న పాఖాల అశోక్ నగర్, జాలుబంధం.10న తుంగబంధం,11న ఖానాపురం. 12న బుధరావుపేట, పోచారం.13న ధర్మరావుపేట. పైన పేర్కొన్న తేదీలో ఆయా గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద రైతులు అధిక సంఖ్యలో పాల్గొని వారి సమస్యలను అధికారులకు తెలియపరచి సమస్య పరిష్కారానికి మార్గంను సంబంధిత అధికారులు చూపుతారని తెలిపారు. ఈ కార్యక్రమంల సీనియర్ అసిస్టెంట్లు వంశి చౌహన్. జలపతిరెడ్డి. ఆర్ఐ చనుమల్ల స్వామి. జూనియర్ అసిస్టెంట్లు సుధాకర్. గోవర్ధన్. మాధవి. రమేష్. శివకోటి. రికార్డ్అసిస్టెంట్ ఐలేష్. రవి. స్వామి. డివిజన్ హ్యాండ్ హెూల్డింగ్ పర్సన్ ఎం వెంకన్న సిబ్బంది వీరన్న తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నెరవేరుతున్న పేదవాడి సొంతింటి కల.

**దశాబ్ద కాలం తర్వాత ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి.**



లిపరకాల జూన్ 2 (వుదయం ప్రతినిధి): పరకాల పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు నందు పరకాల నియోజకవర్గం లోని అర్హులైన లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య గారు, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, కూడా చైర్మన్ శ్రీ ఇనుగాల వెంకట్రాంరెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య , అధికారులతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరి పత్రాలను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు.సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలను పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అర్థమయ్యే విధంగా స్టాల్స్, ఫ్లెక్సీల రూపంలో ఏర్పాటు చేసిన వారిని అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఇప్పటివరకు నియోజకవర్గ వ్యాప్తంగా 3500 ఇందిరమ్మ ఇండ్లు,కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ లో భూములు కోల్పోయిన బాధితులకు 863 ఇండ్లు మంజూరు అయ్యాయని తెలిపారు. పేదింటి సొంత కళ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే సాధ్యమవుతుంది,గత ప్రభుత్వ పాలకుల నిర్వాహకం వల్ల ధనిక రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని అన్నారు.భారత దేశంలోనే రూ.5 లక్షలతో నిరుపేదల సొంతింటి కల నెరవేర్చే ఏకైక పథకం అని అన్నారు. తెలంగాణ స్ఫూర్తిని తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారిని అభినందిస్తూ అమరులైన వారికి నివాళులర్పిస్తూ పండుగ వాతావరణం లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం అని అన్నారు.పరకాల నియోజకవర్గంలోని అర్హులైన లబ్ధిదారులకు ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను అందజేస్తామన్నారు.తెలంగాణ రాష్ట్రం ఇస్తే ఆంధ్రాలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా తుడిచిపెట్టుకు పోతుందని అన్నప్పటికీ కూడాతెలంగాణ రాష్ట్రం ఇచ్చింది తల్లి సోనియమ్మ అని,పార్లమెంటులో బిల్లు పెట్టినప్పుడు ఫామ్ హౌస్ లో పడుకున్నావారు,తెలంగాణ తెచ్చింది మేమే అని కొన్ని సంవత్సరాలు పాలిచ్చి ఇదంతా దోచుకుని దనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చారు అని తెలిపారు. తెలంగాణ వస్తే రైతులు బాగుపడతారని ఆశిస్తే ఐదు ఆత్మహత్యలలో దేశంలోనే మూడవ స్థానంలో బీఆర్ఎస్ పాలకులు తెలంగాణను నిలిపారు అని అన్నారు.

# లావుడియా క్రాంతి ఇంట్లో దొంగతనం 60 వేల నగదు చోరీ.

**బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు.**
**ఎస్ఐ సిహెచ్ రఘుపతి.**

ఖానాపురం జూన్ 2 (వుదయం ప్రతినిధి) మండలంలోని కొడితిమాటుతండాకు చెందిన లావుడియా క్రాంతి ఇంట్లో ఆదివారం రాత్రి చోరీ జరిగి బీరువాలో ఉన్న 60వేల నగదును గుర్తు తెలియని వ్యక్తులు అపహరించకపోయినట్లు బాధితురాలు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు స్థానిక ఎస్ఐ సిహెచ్ రఘుపతి తెలిపారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్ఐ తెలిపారు.